RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 271 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 09, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 15 శాతం ఉద్యోగులను తొలగించిన జూమ్

- ఉద్యోగాల తొలగింపులో మరో సంస్థ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ప్రజామంటలు):ఆర్థికమాంద్యం కార ణంగా పలు టెక్ కంపెనీలు తమ ఉద్యోగుల్లో కోత పెడుతున్నాయి. నిర్దాక్షణ్యంగా ఉద్యోగులను తొలగిస్తు న్నాయి. తాజాగా లేఆఫ్స్ కంపెనీల జాబితాలోకి జూమ్ సంస్థ చేరింది. తమ కంపెనీలో 15 శాతం ఉద్యోగులను తొలగించనున్నట్లు సీఈవో ఎరిక్ యువాన్ వెల్లడించారు. కొవిడ్ సమయంలో భారీగా సేవలు అందించాల్సిన కారణంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను నియమించుకున్నా మని..ఇప్పుడు ఆర్థిక భారం మిగతా... 2లో



## కష్టమర్లకు ఆర్‌బిఐ షాక్

- 25 బేసిక్ పాయింట్లు పెరిగిన రెపోరేటు
- రుణగ్రహీతలకు మరింత భారం కానున్న రుణాలు
- పెరగనున్న గృహరుణాల ఈఎంఐలు

ముంబై,ఫిబ్రవరి8(ప్రజామంటలు):ఆర్‌బిఐ మరోమారు షాక్ ఇచ్చింది. రెపోరేటు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో రుణదాతలకు భారం కాబోతున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడు రోజుల పాటు మిగతా... 2లో

## ప్రగతిభవన్‌ను నక్సలైట్లు

# పేల్చేయాలి...!

### ఉద్యమకారులకే ప్రవేశం లేని ప్రగతిభవన్

### మంత్రివర్గంలో 90శాతం మంది తెలంగాణ వ్యతిరేకులే

### కెసిఆర్ భూతం లాంటివారు.. పట్టి సీసాలో బంధించాల్సిందే

### ప్రగతిభవన్‌పై తన వ్యాఖ్యలను సమర్థించుకున్న రేవంత్ రెడ్డి

మహబూబాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): ప్రగతిభవన్‌ను కూల్చి వేయాలన్న తన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేయడంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. నేను కేసులకు భయపడను.. నాకు కేసులు కొత్త కాదు. కేసీఆర్ భూతం లాంటివారు... పట్టి సీసాలో బంధించాలి.... లేకపోతే తట్టుకోలేం అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ కాంగ్రెస్‌కు సపోర్ట్ చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు అనమతి లేని ప్రగతిభవన్ ఎందుకని మరోసారి నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జోస్యం చెప్పారు. తెలంగాణ ద్రోహులకే మంత్రివర్గంలో 90 శాతం పదవులు అప్పజెప్పారని రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిద్ధాంతం మంచిదే అని... ఆయన ఎంచుకున్న బీజేపీ విధానం సరైంది కాదన్నారు. పొంగులేటి కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తామని తెలిపారు. ములుగు జిల్లాలో హాత్ సే హాత్ జోడో యాత్ర భాగంగా ప్రగతిభవన్‌పై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. పేదలకు ఉపయోగం లేని ప్రగతిభవన్ ఎందుకని ప్రశ్నించారు. ప్రగతిభవన్‌ను నక్సలైట్లు పేల్చేయాలని అన్నారు. ఆనాడు దొరల గడీలను పేల్చేసిన నక్సలైట్లు నేడు ప్రగతి భవన్‌ను లేకుండా చేసినా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. వచ్చే జనవరి మొదటి వారంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సంతకం పోడు భూములు సమస్య పరిష్కరం కోసమే ఉంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్న రేవంత్..తాను కేసులుకు భయపడనని, తనకు కేసులు కొత్తేమీ కాదన్నారు. 'కేసీఆర్ భూతం లాంటివాడు. పట్టి సీసాలో బంధించాలి. లేకపోతే తట్టుకోలేం. కేసీఆర్ వ్యతిరేక శక్తులందరూ కలిసి కాంగ్రెస్ కు సపోర్టు చేయాలి' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరవీరుల కుటుంబాలకు అనుమతి లేని ప్రగతిభవన్ ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. కోవర్టు ఆపరేషన్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిట్ట అంటూ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి.. అధికార పార్టీలో చేరిన12 మంది ఎమ్మెల్యేలపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 3 వేల లిక్కర్ షాపులు, 60 వేల బెల్టు షాపులు ఏర్పాటు చేసి, ప్రజలను తాగుబోతులుగా చేశారంటూ ముఖ్యమంత్రిపై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటి వరకూ రుణమాఫీ చేయకపోవడంతో రైతులు అప్పులపాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రేవంత్ కామెంట్స్ రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. మరోవైపు రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రగతిభవన్‌ను కూల్చివేయాలంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యల వెనుక కుట్రకోణం ఉందని అనుమానం వ్యక్తం చేస్తూ ములుగు, నర్సంపేట పోలీస్‌స్టేషన్లలో మిగతా... 2లో





## మావోయిస్టులను రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారా..?

- రేవంత్ వ్యాఖ్యలపై చట్టపరంగా చర్య తీసుకోవాలి
- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు
- రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యేలు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు):పీసీసీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు మిగతా... 2లో

## రాజకీయాలు మాకో టాస్క్..

- లక్ష్యం కోసం పట్టుదలతో పనిచేస్తాం
- మానవీయ కోణంలో పనులు చేపడతాం
- మిషన్ భగీరథతో ఇంటింటికీ నీరు ఇచ్చాం
- హర్‌ఘర్ జల్ అన్న కేంద్రం పట్టించుకోవడం లేదు
- అసెంబ్లీలో పలు అంశాలను వివరించిన హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు):దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలకు రాజకీయాలంటే ఒక గేమ్. కానీ,



సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పాలిటిక్స్ ఒక టాస్క్. ఏ లక్ష్యాన్ని అయినా పట్టుదలతో దాన్ని పూర్తి చేసేలా ప్రజల కోణంలో, మానవీయ కోణంలో పని చేసే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని మంత్రి హరీష్ రావు అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ మిగతా... 2లో

## సుప్రీంలోనూ దక్కని ఊరట

- ఎమ్మెల్యేలకు ఎర కేసులో స్టేకు నిరాకరణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ప్రజామంటలు):ఎమ్మెల్యేలకు ఎర కేసుకు సంబంధించి..ఫాం హౌస్ కేసులో తెలంగాణ



ప్రభుత్వానికి సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. కేసును సీబీఐకు అప్పగించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సీజేఐ ధర్మాసనం నిరాకరించింది. కేసును విచారించి మెరిట్స్ ఉంటే హైకోర్టు తీర్పును రివర్స్ చేస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. కేసును ఫాస్ట్ ట్రాక్ చేయాలన్న ప్రభుత్వ అభ్యర్థనను కూడా ధర్మాసనం తోసిపుచ్చింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. మిగతా... 2లో

## మాట నిలబెట్టుకొన్న కెసిఆర్

### రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్‌కి..

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): కొండ గట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి గతంలో మజూరు చేస్తామన్న రూ. 100 కోట్లు విడుదల చేస్తున్న సీఎం కేసీఆర్ కు అశేష భక్తజనం తరపున ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు దేవాలయానికి, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అంజన్న భక్తులకు మరిన్ని అత్యున్నత సౌకర్యాలు కల్పించడంతో పాటు, దేవాలయంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు



చేపట్టనున్నామని ఆమె తెలిపారు. ప్రతి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అత్యున్నత స్థాయిలో కేసీఆర్ అభివృద్ధి చేస్తున్న కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు మిగతా... 2లో

## ప్రబల ఆర్థిక కేంద్రంగా భారత్

- ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగాం
- జీ20 సదస్సును నిర్వహించే స్థాయికి చేరాం
- డిజిటల్ ఇండియాను చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నాయి..
- ఇంధన వినియోగంలో దేశం మూడో స్థానం
- యూపిఎ హయాంలో దేశంలో రక్తపుటేరులు పారాయి
- ప్రపంచ దేశాల చూపులన్నీ భారత్‌వైపే
- కొందరు అతిగా ఊహించుకుంటున్నారని రాహుల్‌కు చురకలు
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మోడీ సమాధానం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ప్రజామంటలు):భారతదేశం ప్రబల ఆర్థిక కేంద్రంగా ఎదగిందని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. అన్ని రంగాల్లో ఉజ్వలంగా ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో మోడీ మాట్లాడారు. ఎన్నికలే జీవితం కాదని..140 కోట్ల ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యమన్నారు. కొవిడ్‌ను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొందని చెప్పారు. చాలా దేశాలను నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వేధిస్తున్నాయని ఇలాంటి సమయం లోనూ మనం ప్రపంచలోనే ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగామని అన్నారు. ఇవాళ జీ20 సదస్సును నిర్వహించే స్థాయికి ఎదిగామని ..ఇది కొందరికి కంటగింపు కావొచ్చు కానీ తనకైతే గర్వంగా ఉందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఈరోజు భారత్ వైపు చూస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు.మొబైళ్ల తయారీలో దేశం రెండో స్థానంలో ఉందని... డిజిటల్ ఇండియాను చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్య పోయాయని చెప్పారు. ఇంధన వినియోగంలో దేశం మూడో స్థానంలో ఉందన్నారు. కామన్ వెల్త్ క్రీడల్లో మన ఆడ పిల్లలు అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. స్టార్టప్‌లలో మనం మూడో ప్లేసులో ఉన్నామన్నారు. ప్రతిరంగంలో భారత్ చరిత్ర మిగతా... 2లో

## ఎలక్ట్రిక్ వాహనాలకు కేంద్రంగా హైదరాబాద్

### ఈ మోటార్ షో -2023ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రజామంటలు):ఎలక్ట్రిక్ వాహనా లకు హైదరాబాద్ కేంద్రంగా మారనుందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఈవీ కంపెనీలు ముందుకొస్తున్నాయని చెప్పారు. మాదాపూర్ హైటెక్స్ లో హైదరాబాద్ ఈ మోటార్ షో 2023ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం వివిధ ఈవీ కంపెనీల స్టాల్స్ విజిట్ చేశారు. మోటార్ షోలో దేశీయ కంపెనీలు ఈ వెహికిల్స్ ప్రదర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇది తొలి అడుగు మాత్రమేనని, రానున్న రోజుల్లో ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అమర్ రాజా కంపెనీ మిగతా... 2లో

## దేశం అచ్చెరువొందేలా...

# తెలంగాణ అభివృద్ధి

- అన్ని రంగాల్లో ఆదర్శంగా రాష్ట్రం
- ప్రతి ఒక్కరి అభివృద్ధిని కాంక్షించేలా పథకాలు
- ఒక్క మంచిపని కూడా ప్రతిపక్షాలు కనబడ లేదా
- బడ్జెట్‌లో సింహభాగం పేదలు, బడుగులకే కేటాయింపు
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు):తెలంగాణలో అభి వృద్ధి కళ్లకు కనపడేలా..దేశం అచ్చెరువొందేలా ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అలాగే దేశానికి ఆదర్శంగా పథకాలు సాగుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సకల జనుల సంక్షేమం, సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా.. సుదీర్ఘంగా సమాధానం ఇస్తూ..ప్రతిపక్ష సభ్యుల తీరుపైనా, కేంద్రం తీరుపైనా మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేని



విధంగా బిజెపి ప్రవర్తిస్తోందని అన్నారు. ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేస్తుంది. కంటివెలుగు, రైతుబంధు, రైతుబీమా అమలు మిగతా... 2లో

## దళితబంధు ఎక్కడా గ్రౌండ్ కాలేదు


- మార్గదర్శకాలు లేక లబ్ధి దారుల్లో గందరగోళం
- హుజూరాబాద్‌లోనే అమలు కాలేదు
- అసెంబ్లీలో ఈటెల రాజేందర్ విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు):దళిత బంధు చాలా చోట్ల గ్రౌండింగ్ కాలేదని, ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. బుధవారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ సరైన మార్గదర్శకాలు లేక లబ్దిదారుల్లో గందరగోళం నెలకొందన్నారు. 70 లక్షల మందికి వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఇవ్వలేదని ఆరోపించారు. ఐకేపీ ఉద్యోగులకు స్కేలు ఇస్తామన్నారు కానీ ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు జీపీఎఫ్ ఇవ్వడం లేదని, ఆరోగ్యశ్రీ సేవలు ఎక్కడ పని చేయడం లేదన్నారు. మధ్యాహ్నం భోజనం వండే



వాళ్లకు జీత భత్యాలు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేస్తుందనడం తప్పని, రూ. 16వేల కోట్ల భూముల అమ్మకం బడ్జెట్‌లో చూపించారని, భూముల మిగతా... 2లో

## ప్రజానాడి



### ప్రగతిభవన్‌ను నక్సలైట్లు

# పేల్చేయాలి...!

**మొదటి పేజీ తరువాయి..**

బీఆర్ఎస్ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ప్రగతిభవన్‌ను డైనమేట్లు పెట్టి పేల్చాలన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రేవంత్‌ను జైల్లో పెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జానారెడ్డి సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ మూల సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ మార్చుకుందా అని నిలదీశారు. పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని... అక్కడ ప్రభుత్వ ఆఫీస్‌లపై పేల్చాలని డిమాండ్ చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న పీసీసీలు అందరూ రేవంత్ తరహా కామెంట్స్ చేస్తారా అంటూ పెద్దసుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు.

## మాట నిలబెట్టుకొన్న కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కృతజ్ఞతలు తెలుపుకొంటున్నారని కవిత తన ప్రకటనలో పేర్కొన్నారు.

**రాజేశం గౌడ్ కృతజ్ఞతలు**

కొండగట్టు పుణ్యక్షేత్రానికి వంద కోట్ల నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు, నిధుల మంజూరీలో విశేష కృషి చేసిన ఎమ్మెల్సీ కి మాజీ మంత్రి, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ జి రాజేశం శాసన మండలిలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎలక్ట్రిక్ వాహనాలకు కేంద్రంగా హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి..**

ఇప్పటికే ఈవీ బ్యాటరీ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన



విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ఏర్పాటుతో ఎలక్ట్రానిక్ వెహికిల్స్ రంగానికి చెందిన ఉత్పత్తుల తయారీ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కు అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ షోలో సిట్రాన్ ఎలెక్ట్రిక్ కార్, క్వాంటామ్ ఈవీ బైక్, హాప్ ఈ బైక్‌ను కేటీఆర్ లాంఛ్ చేశారు.

## రాజకీయాలు మాకో టాస్క్..

**మొదటి పేజీ తరువాయి..**

సమాధానంలో మాట్లా డుతూ... మిషన్ భగీరథలో 1.50లక్షల కిలోమీటర్ల పైప్‌లైన్, 37వేల వాటర్ ట్యాంక్‌లు, 1804 సర్వీస్ రిజర్వాయర్‌లు, 123 వాటర్ ట్రీట్‌మెంట్ పాంట్లు, 77 ఇంటెక్ వెల్స్ వీటన్నింటిని మూడునాలుగేళ్లలో పూర్తి చేయడం ఓ భగీరథ యత్నం. సీఎం కేసీఆర్ ఒక టాస్క్‌గా తీసుకోవడంతోనే ఇది సాధ్యమైంది. ఇది మాకు మిగతా పార్టీలకు ఉన్న తేడా అదేనని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలన, దేశంలో మోదీ నాయకత్వంలో బీజేపీ పరిపాలన ఒకేసారి ప్రారంభమయ్యాయి. అధికారంలోకి ఆరేడేళ్లలోనే 2020 నాటికి మిషన్ భగీరథను పూర్తి చేశాం. కేంద్ర జల్‌జీవన్ మిషన్ 2022లో మిషన్ భగీరథలో ఇంటింటికి మంచినీరు ఇచ్చినందుకు రాష్ట్రానికి అవార్డు ఇచ్చింది. మన పథకాన్ని 'హర్‌ఘర్‌కో జల్' పేరుతో కాపీ కొట్టారు కానీ.. స్పీడ్‌గా పనులు చేయడం లేదు. కేసీఆర్ తెచ్చిన పథకాన్ని తీసుకువస్తే కేంద్రం దీన్ని దేశమంతా అమలు చేయడం రాష్ట్రానికి గర్వకారణం. దేశ ప్రజలకు సురక్షితమైన తాగునీరు ఇవాళ 49శాతం మందికి మాత్రమే అందుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా 75 సంవత్సరాలు అమృత్‌కాలమని గొప్ప చెప్పుకుంటున్నారు.

ఇంకా 51శాతం మంది ప్రజలు కనీస సౌకర్యమైన తాగునీటికి దూరంగా ఉన్నారు. తెలంగాణ సక్సెస్‌ను కలుపుకొని కేవలం 49శాతం మందికి మాత్రమే స్వచ్ఛమైన తాగునీరు అందిస్తుంది. మిషన్ భగీరథ ప్రాజెక్టుకు రూ.44,933.66 కోట్లఅంచనా వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. కానీ, ప్రాజెక్టు పూర్తయ్యే వరకు చేసిన వాస్తవమైన వ్యయం రూ.36,900 కోట్లు మాత్రమే. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనరలో ఖచ్చితమైన ప్రణాళికతో పారదర్శకంగా ఆధునిక పద్ధతులను వినియోగించి నిర్ణీత సమయంలో పథకాన్ని పూర్తి చేయడం వల్ల రూ.8,033.66 కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం ఆదా చేయగలిగింది' అని హరీశ్‌రావు వివరించారు. తెలంగాణలో మాత్రం 100శాతం డ్రింకింగ్ వాటర్ సప్లై అవుతోందని చెప్పారు. రూ. 36,900 కోట్ల వ్యయంతో చేపట్టిన మిషన్ భగీరథ పనులను అతి తక్కువ కాలంలోనే పూర్తి చేయడం ద్వారా..రూ. 8033 కోట్లు ఆదా చేసినట్లు హరీష్ వెల్లడించారు. రాష్ట్రంలో వేసవి కాలంలోనూ చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని మంత్రి హరీష్ రావు అన్నారు. 2014 ముందు ఎండిన చెరువులు ఇప్పుడు జలకళ సంతరించుకోవడాన్ని ప్రస్తావించారు. సమైక్య రాష్ట్రంలో చెరువులు శిథిల మయ్యాయని.. అందుకే మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్దరించా మన్నారు. మిషన్ కాకతీయ వల్ల భూగర్భజలాలు ఉబికి వస్తున్నా యని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా కట్టని విధంగా కేవలం మూడున్నరేండ్లలో కాళే శ్వరం ప్రాజెక్టును పూర్తి చేశామని మంత్రి హరీష్ రావు తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టును చూసేందుకు దేశ, విదేశాల నుంచి వస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు వందల సంఖ్యలో కేసులు వేశారని.. అయినా..చిత్త శుద్ధితో కాళేశ్వరాన్ని నిర్మించినట్ల వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు పనులు 63 శాతం పూర్తయ్యాయన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు. నిర్ణీత కాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల అనేక కోట్లు ఆదా చేశామని అన్నారు.

## సుప్రీంలోనూ దక్కని ఊరట

**మొదటి పేజీ తరువాయి..**

ఫాం హౌస్ కేసులో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సుప్రీంను ఆశ్రయించింది. సీబీఐ కేసు విచారణ చేపడితే సాక్ష్యాలన్నీ ధ్వసం అవుతాయని పిటిషన్‌లో ఆందోళన వెలిబుచ్చింది.

## మావోయిస్టులను రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారా..?

**మొదటి పేజీ తరువాయి..**

తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు రాష్ట్ర డీజీపీ అనిల్ కుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టి. రవీందర్ రావు, ఎల్.రమణ, తాతా మధు, శంభిపూర్ రాజు, దండె విఠల్ కలిసి డీజీపీ కార్యాలయానికి వెళ్లి డీజీపీని కలిశారు. రేవంత్ రెడ్డి తన పాదయాత్రలో ముఖ్యమంత్రి పరిపాలనా కార్యాలయం, నివాసాన్ని గ్రైనైడ్స్ పెట్టి పేల్చి వేయాల్సిందిగా కోరడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చట్ట సభల్లో సభ్యుడిగా ఉండి అధికార భవనాలను కూల్చివేయాల్సిందిగా కోరడమంటే , ఖచ్చితంగా ఇది చట్టవ్యతిరేక చర్యగా భావించాలని కోరారు. రేవంత్ ప్రసంగాన్ని పరిశీలించి చట్టపరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని డీజీపీని కోరారు. మరోవైపు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకట రమణా రెడ్డి మండిపడ్డారు. ప్రగతి భవన్ ను పేల్చాలన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాసనసభ మీడియా పాయింట్‌లో సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సీఎల్పీ నేత భట్టి, జానారెడ్డి సమర్థిస్తారా అని ప్రశ్నించారు.ప్రగతి భవన్‌ను పేల్చాలన్న రేవంత్‌పై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టాలని, ఈ వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. మహాత్మా గాంధీ మూల సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ మార్చుకుందా అని దుయ్యబట్టారు. ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అక్కడ ప్రభుత్వ ఆఫీస్ లని పేల్చాలని డిమాండ్ చేస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి క్రిమినల్ మాదిరిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తే ,రేవంత్ తోడో యాత్ర అంటున్నారని విమర్శించారు.

ఉనికిని కాపాడుకునే ప్రయ త్నంలో పీసీసీ అధ్యక్షుడు సంఘ విద్రోహ శక్తులా మాట్లాడుతు న్నారని ఆరోపించారు. మావోయిస్టులను రేవంత్ రెడ్డి సమర్థిస్తు న్నారా మావోయిస్టులపై కాంగ్రెస్ స్టాండ్ ఏమిటి ? విధ్వంసమే విధానం అని చెబుతారా? పేల్చేయడం?కుల్చేయడం అసాంఘిక శక్తుల మాట్లాడే మాటలని పేర్కొన్నారు.

## 15 శాతం ఉద్యోగులను తొలగించిన జూమ్

**మొదటి పేజీ తరువాయి..**




తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించక తప్పని పరిస్థితి నెలకొందని తెలిపారు. గతంలో ఐటీ డిమాండ్ కారణంగా జులై 2019 నుంచి అక్టోబర్ 2022 మధ్యలో జూమ్ సంస్థ 272 శాతం ఎక్కువగా ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంది. అంటే దాదాపు 8,422 మందిని తీసుకుంది. దీంతో కంపెనీపై భారం పడిందని..దిద్దుబాటు చర్యలు భాగంగా ప్రస్తుతం 1300 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సీఈవో ఎరిక్ యువాన్ తెలిపారు. అమెరికాలోని తమ సంస్థ ఉద్యోగులకు ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని చేరవేయనున్నట్లు యువాన్ చెప్పారు. అరగంటలో ఇంపాక్టడ్ అని మెయిల్ వస్తుందన్నారు. అమెరికా బయట ఉన్న ఉద్యోగులకు స్థానిక విధానాలను బట్టి సమాచారం చేరవేస్తామన్నారు. అయితే అమెరికాలో ఉద్యోగం కోల్పోనున్న జూమిలకు 16 నెలల జీతం ఇవ్వనున్నట్లు యువాన్ వెల్లడించారు. అలాగే హెల్త్‌కేర్ కవరేజ్ కూడా ఉంటుందన్నారు. 2023 ఏడాదికి చెందిన బోనస్ కూడా ఇస్తామన్నారు. ఇతర దేశాల్లో స్థానిక చట్టాలను బట్టి ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. వచ్చే ఆర్థిక సంవ త్సరంలో తన వేతనంలో ఏకంగా 98 శాతం కోత విధించుకున్నట్లు ఎరిక్ యువాన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితికి జవాబుదారీగా ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. 2023లో కార్పొరేట్ బోనస్‌ను కూడా వదులుకుంటున్నానని తెలిపారు. తనతో పాటు.. ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ టీమ్ కూడా తమ కనీస వేతనాలను 20 శాతం మేర కోత విధించుకుంటు న్నాయని వెల్లడించారు.

## దళితబంధు ఎక్కడా గ్రౌండ్ కాలేదు

**మొదటి పేజీ తరువాయి..**

అమ్మకం ద్వారా రూ.3 వేల కోట్లకు మించి రావని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు. 13 ఫెడరేషన్‌లకు కేటాయింపులే తప్ప ఖర్చు పెట్టడం లేదని, ప్రభుత్వం వైఫల్యాలను, చేతకాని తనాన్ని ఇతరుల మీదకు నెట్టడం సరికాదన్నారు. రాష్ట్రం వచ్చే నాటికి మన అప్పు రూ. 77, 333 కోట్లు మాత్రమేనని, ఇప్పుడు అప్పు రూ. 3 లక్షల కోట్లు దాటిందన్నారు. జీఎస్డీపీలో అప్పు 15 శాతం మించొద్దు.. కానీ అప్పు 38 శాతానికి పెరిగిందని ఆరోపించారు. అణగారిన వర్గాలకు ఐదు పైసలు కూడా ఇప్పటి వరకు ఇవ్వ లేదన్నారు. దళిత బంధు అమలు ఎన్ని ఏళ్లలో పూర్తి చేస్తారు?... హుజూరాబాద్‌లో ఇప్పటికీ అన్ని కుటుంబాలకు దళితబంధు రాలేదని ఈటల రాజేందర్ అన్నారు. ఐకేపీ ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పుడు ఆ ఊసే లేదని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్ రావడం లేదని, ఉద్యోగుల జీపీఎఫ్ కూడా ఇవ్వడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం వండే సిబ్బంది వేతనం రూ. 3వేలు పెంచుతాం అన్నారు.. కానీ ఇంత వరకు అమలు కాలేదన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి.. గల్ఫ్ బాధితులకు సహకారం అందించాలని అన్నారు. కాగా ఈటెల రాజేందర్ మాట్లాడుతుండ గానే స్పీకర్ మైక్ కట్ చేసారు.

దీంతో బయటకు వచ్చి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఈటెల రాజేందర్ చిట్ చాట్‌గా మాట్లాడారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను అడ్రస్ చేసే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇరవై ఏళ్ల కాలంలో ఏనాడూ ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. అడుగడుగున అడ్డంకులు, ప్రతిపక్ష పార్టీల నేతలు అంటే చిన్న చూపు చూడడం, సమస్యను లేవనెత్తేలోపు మైక్ కట్ చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో కంటే బయట మాట్లాడటం మేలని అన్నారు. దీని వల్ల ప్రజలకు కొంతైనా అర్థం అయ్యే ఛాన్స్ ఉంటుందన్నారు. తాను గెలిచి ఏడాదిన్నర అవుతోందని, ఈ సమయంలో తన నియోజకవర్గ పరిధిలో తనను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. నేనేంటో తనను గెలిపించిన తన నియోజకవవర్గ ప్రజలకు తెలియదా? అని అన్నారు. అధికారం అనేది ఎవ్వరికీ ఎప్పుడు శాశ్వతం కాదని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు.

### దేశం అచ్చెరువొందేలా...

## తెలంగాణ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి..**

చేస్తుంది. ప్రతిపక్షాలు ప్రభుత్వం మంచిపని చేసిందని ఒక్క మాటచెప్ప లేదు. వారి మాటలు ఎలా ఉన్నాయంటే.. నిండుపున్నమిలో చందమామ వెలుగులు చూడాల్సింది పోయి.. ఆ చందమామ మీద ఉన్న మచ్చలు వెతికే ప్రయత్నం చేసినట్టుందని అన్నారు. వెనుకటికి ఏం వంక అంటే.. ఏలువంక అన్న చందంగా బీజేపీ, కాంగ్రెస్ తీరుంది. బడ్జెట్‌లో సింహభాగం నిధులు పేదలు, బడు బలహీన వర్గాల కోసం నిధులు కేటాయించామని, ప్రతిపక్షాల మాటలు బడుగు, బలహీన వర్గాలు, గిరిజనులు, అగ్రవర్ణాల పేదలకు ఏమి చేయొద్దని కాంగ్రెస్, బీజేపీ సభ్యుల మాటల్లో తెలుస్తుందని అన్నారు.బడ్జెట్‌లో ముసలవ్వలకు రక్షణ ఉంది. పసిపిల్లలకు పోషణ, బడి పిల్లలకు శిక్షణ, ఉన్నత విద్యకు ఉపకారం, యువత ఉద్యోగ కల్పన, ఆరిపోని కరెంటు వెలుగులు ఉన్నాయి. నదీ జలాలను ఎత్తిపోసే విజయాలున్నాయి. మత్తడి దుంకుతున్న చెరువుల తళతళలు, చెరువు లో చేపపిల్లల మిలమిలలు, జలరాశుల గలగలలు, ధాన్యరాశుల కళకళలున్నాయి. రైతుల ముఖంపై విరబూస్తున్న చిరునవ్వులు, గొర్రెల మందల అరుపుల, గొల్లకురుమల కండ్లలో మెరుపులు, నేతన్నకు భరోసా ఉన్నది, గీతన్నకు కులాస ఉన్నది. దళితబంధు ఇచ్చే దిలాసా, ఆకుపచ్చని అడవులు, మళ్లీ ఊపిరిపోసుకున్న పక్షి జాతులున్నాయ్, కాలుష్యంపై కదనం ఉంది.. పర్యావరణ సమతుల్యం ఉన్నది.. పేదింటి ఆడపిల్లల పెళ్లిపందిళ్లున్నాయి.. వారి తల్లిదండ్రుల కండ్లల్లో ఆనంద భాష్పాలున్నాయి. కంటి వెలుగు కాంతి ఉంది.. ప్రతి హృదయం ఉంది. కొత్త హాస్పిటల్స్ ఉన్నాయి.. జిల్లాకో మెడికల్ కాలేజీలు ఉంది. పెరిగిన బెడ్లు ఉన్నయ్.. చికిత్స మార్గం ఉంది.. ఆరోగ్య భాగ్యం.. సబ్బండ వర్ణాల సంక్షేమం ఉంది. సకలజనుల సౌభాగ్యం, సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉంది. ఇవి ప్రతిపక్షాలకు కనపడకపోతే మేం ఏం చేయాలని ఘాటుగానే ప్రశ్నించారు. గతంలో రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయంటే ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం నుంచే.. తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచో ఖాళీ బిందెల ప్రదర్శనలతో అసెంబ్లీకి వచ్చేవాళ్లం. అసెంబ్లీలో మొదటిరోజు రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి మీద విపక్షాలన్నీ వాయిదా తీర్మానం ఇచ్చేవి. మొదటి వాయిదా తీర్మానం కరెంటు కోతలు, తాగునీటి బాధలపై ఉండేవి. బడ్జెట్ సమావేశాల్లో మంచినీటి కొరత గురించి మాట్లాడకుండా సభ జరిగిన సమావేశమే లేదు. మిషన్ భగీరథ వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ రోజైనా భట్టీ విక్రమార్క గానీ, ఇతర విపక్ష సభ్యులు రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తీర్మానాలు ఇచ్చారా? వాగ్యుద్దాలు ఉన్నాయా? ఖాళీ కుండల ప్రదర్శన ఉందా? ఇవన్నీ లేవంటే ప్రతిపక్షాలు కూడా రాష్ట్రంలో మంచినీటి సమస్య లేదని ఒప్పుకున్నట్టే కదా? ఇంత మంచి పని జరిగితే ఒక్కనాడైన మంచి అని చెబుతున్నారా? అంటూ ధ్వజమెత్తారు. గతంలో ఎమ్మెల్యేలుగా శాసనసభ నియోజకవర్గంలో పర్యటించాలంటే కాంగ్రెస్ మంత్రులు, పార్టీ నేతలు గ్రామాలకు రావాలంటే అయితే ముందే పోలీస్ బందన్నా రావాలే.. లేదంటే బోరుబండి వచ్చినంక ఎమ్మెల్యేనో.. మంత్రి వస్తుండే. పోలీసు బండి ఖాళీ బిందెలన్నీ పక్కకు జరిపితే మెల్లగా మంత్రిగారు వస్తుండే. లేదంటే బోరుబండి వచ్చి ఒకటో రెండు బోర్లు వేస్తే .. ఎమ్మెల్యేనో, మంత్రి వస్తుండే. ఇవాళ ఖాళీ బిందెల ప్రదర్శన ఉందా అని నిలదీసారు. ఆ రోజుల్లో బిందెడు నీళ్ల కోసం మైళ్లదూరం నడిపోయిన యాతన ఉండేది. అక్కాచెల్లెళ్లు బోరింగ్‌లు కొట్టీకొట్టి భుజాలు నొప్పి పెట్టిన రోజులుండేవి. నారాయణఖేడ్‌లో 'హదునూరకు ఎద్దునివ్వదు.. బోరంచకు పిల్లనివ్వద్దు' సామెత ఉండేది. హద్దునూరకు ఎద్దునిస్తే నీళ్ల దొరక్క ఆగమైతదని.. ఎద్దనీవ్వద్దని అందురు. బోరంచలో నీళ్లు కావాలంటే నాలుగు కిలోమీటర్ల దూరంలో పోయి బిందెల్లో మోసుకువచ్చే పరిస్థితి ఉండేది. గతంలో నులకమంచంలో పసిపిల్లలను నిలబెట్టి స్నానం చేయించి.. మంచం కింద తాంబాలం పెట్టి తిరిగి వాడుకునే దుస్థితి నాడు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ పాలనలో ఉండేది. ఇవాళ వీళ్లంతా మాకు సుద్దులు, బుద్ధులు చెబుతున్నరు' అంటూ హరీశ్‌రావు విమర్శించారు.

## ప్రబల ఆర్థిక కేంద్రంగా భారత్

సృష్టిస్తోందన్నారు. ఇవన్నీ చూసిన కొందరు నిరాశవాదులకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఏం చేశామో ప్రజలకు తెలుసని మోడీ అన్నారు. జీవితం అంటేనే సవాళ్ల మయం.. ఆ సవాళ్లకంటే 140 కోట్ల దేశజనాభనే ముఖ్యం. అనేక దేశాల్లో ధరలు ఆకాశాన్నంటాయి.. నిరుద్యోగం పెరిగిపోయింది. పొరుగు దేశాల్లో పరిస్థితి భయంకరంగా ఉంది. ఇలాంటి సమయంలో భారత్ మాత్రం గర్వంగా నిలబడిందన్నారు. ఇది ఎవరు భరించలేక పోతున్నారో అర్థం చేసుకోండి.. సంపూర్ణ మెజార్టీతో కూడిన నిర్ణయాత్మక ప్రభుత్వం ఉందన్నారు. ప్రపంచ దేశాలు భారత్‌ను నమ్మకంతో చూస్తున్నాయి. భారత్ సామర్థ్యం పెరుగుతుండటమే కారణం.. భారత్‌లో స్థిరత్వం ఉంది. స్థిరమైన ప్రభుత్వం ఉంది. దేశానికి కాలాను గుణంగా ఏంకావాలో అది అందిస్తున్నాం. కరోనా సమయంలో మేడిన్ ఇండియా వ్యాక్సిన్ తయారు చేసి.. కోట్లాది మందికి ఉచితంగా టీకాలు అందించాం అని అన్నారు. ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ప్రధాని గారూ, ప్రజాస్వామ్య స్వరాన్ని మీరు చెరిపివేయలేరు అని అన్నారు. భారతదేశ ప్రజలు మిమ్మల్ని సూటిగా ప్రశ్న అడుగుతున్నారు. నాకు సమాధానం చెప్పండి అంటూ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే, లోక్‌సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. 2004 నుంచి 2014 వరకు దేశంలో అవినీతి రాజ్యమేలిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ఎన్నో భారీ స్కాంలు జరిగాయని విమర్శించారు. ఆ దశాబ్దం అవినీతి దశాబ్దం అని అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉగ్రవాదం రాజ్యమేలిందని చెప్పారు. ఆ దశాబ్దకాలం దేశంలో రక్తపుటేరులు పారాయని విమర్శించారు. ఆ పదేళ్లు భారత్ తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతే.. కేసులు ఓడిపోతే సుప్రీం కోర్టు తీర్పును కూడా తప్పుబట్టేవారన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా మాట్లాడిన మోడీ.. రాష్ట్రపతి ప్రసంగం దేశానికి ఆదర్శమని అన్నారు. ఆదివాసీ సమాజానికి గొప్ప గౌరవం దక్కిందన్నారు. నిన్న సభలో కొంత మంది సభ్యులు ఉత్సాహంగా వ్యాఖ్యలు చేశారన్నారు. నిన్న ఓ పెద్ద నాయకుడు రాష్ట్రపతిని విమర్శించారని రాహుల్ గాంధీని ఉద్దేశించి సెటైర్లు వేశారు. నేతల వ్యాఖ్యలు వారి మనసులోని ద్వేషాన్ని బయటపెట్టా యన్నారు. ఒకప్పుడు భారత్ తన సమస్యల పరిష్కారానికి ఇతరులపై ఆధారపడేది..కానీ ఇపుడు భారత్ ఇతర సమస్యలను పరిష్కరిస్తుందని రాష్ట్రపతి చెప్పారని మోడీ గుర్తు చేశారు. భారత్ ఈ క్షణం కోసమే ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తుందని మోడీ చెప్పారు. దేశంలో అవినీతిని తరిమి కొట్టామని అన్నారు.

మోడీ ప్రసంగం చేస్తున్నంత సేపు అధికారపక్ష సభ్యులు చప్పట్లతో బల్లలు చరిచారు. ప్రధాని తన ప్రసంగంలో ప్రతిపక్షాలకు అనేకసార్లు చురకలంటించారు. గతంలో తన సమస్యల పరిష్కారం కోసం భారత్ ఇతరులపైన ఆధారపడేదని, నేడు భారతే ఇతర సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. ఇది కొంతమందికి కంటగింపుగా ఉండొచ్చని, తనకైతే గర్వంగా ఉందని ప్రధాని చెప్పారు. నిరాశలో ఉన్న కొందరు దేశ ప్రగతిని అంగీకరించలేకపోతున్నారని ప్రతిపక్ష నేతలను మోదీ ఎద్దేవా చేశారు. కొందరు నిరాశలో మునిగి పోయి దేశ విజయాలను సహించలేకపోతున్నారని మోదీ చెప్పారు. దర్యాప్తు సంస్థలను విపక్షాలన్నీ కలిసి విమర్శలు చేస్తున్నాయని మోదీ సెటైర్ వేశారు. ఈడీ దెబ్బకు ప్రతిపక్షనాయకులంతా ఏకతాటిపైకి వచ్చారన్నారు. ఈడీకి ధన్యవాదాలు చెప్పాల్సిందేనన్నారు. తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేశానని, ప్రజలకు తనపై విశ్వాసం ఉందని, అది విపక్షాలకు అందదని ప్రధాని చెప్పారు. తాను 25 కోట్ల కుటుంబాల సభ్యుడినని మోదీ చెప్పారు. కొందరు ఒకే కుటుంబానికి సేవ చేశారని, తాను 25 కోట్ల కుటుంబాలకు సేవ చేస్తున్నానని మోదీ చెప్పారు. ఒకప్పుడు రైల్వే అంటే యాక్సిడెంట్లు గుర్తుకొచ్చేవని, నేడు వందే భారత్ రైళ్లు చూసి ప్రజలు గర్వపడుతున్నారని ప్రధాని చెప్పారు. 2004 నుంచి 2014 వరకూ దేశంలో అవినీతి రాజ్యమేలిందని ప్రధాని ఆరోపించారు. దేశంలో ఆ పదేళ్లు రక్తపుటేర్లు పారాయన్నారు. భారత్ తీవ్రంగా నష్టపోయిందన్నారు. దేశంలో 70 సంవత్సరాలలో 70 ఎయిర్‌పోర్ట్‌లు నిర్మిస్తే తమ ప్రభుత్వం 9 సంవత్సరాలలో 70 ఎయిర్‌పోర్ట్‌లు నిర్మించిందని మోదీ చెప్పారు. జలమార్గాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరోవైపు మోదీ ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు అడ్డుకున్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది.


## కష్టమర్లకు ఆర్‌బిఐ షాక్

**మొదటి పేజీ తరువాయి..**

మానిటరీ పాలసీ కమిటీ సమావేశం జరుగుతోంది. బుధవారం మూడో రోజు సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా రెపోరేటు పెంచుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. 25 బేసిస్ పాయింట్లు పెంచు తున్నట్లు స్పష్టం చేశారు. 6.25 నుంచి 6.50 శాతానికి రెపోరేటును పెంచింది. 2023 ఏప్రిల్-జూన్ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా అంచనా. ఈ రెపోరేటు పెరగడం వల్ల బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. ఆర్‌బీఐ వద్ద బ్యాంకులు రుణాలు తీసుకుంటాయి. అలా బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద రుణాలు తీసుకున్నపుడు వసూలు చేసే రేటును రేపో రేటు అంటారు. దీనిని స్వల్పకాలిక వడ్డీ రేటు అని కూడా అంటారు. స్వల్ప కాలికంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రేపో రేటును నిర్ణయిస్తారు. రెపో రేటునను తగ్గిస్తే బ్యాంకులకు తక్కువకే రుణాలు వస్తాయి. ఈ ప్రభావంతో కంపెనీలకు, వ్యక్తులకు రుణాల వడ్డీ రేటును వాణిజ్య బ్యాంకులు తగ్గించే అవకాశం ఉంటుంది. బ్యాంకులు తమ వద్ద డబ్బు ఎక్కువగా ఉంది అనుకుంటే దానిని రిజర్వ్ బ్యాంకుకు రుణాలుగా ఇవ్వవచ్చు. అలా బ్యాంకుల వద్ద రుణాలుగా తీసుకున్న మొత్తానికి ఆర్‌బీఐ చెల్లించే వడ్డీ రేటునే రివర్స్ రేపో రేటు అంటారు. ఇది రెపో రేటు కన్నా తక్కువగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ బుధవారం మీడియాతో మాట్లాడారు. రెపోరేటను 25 బేసిస్ పాయింట్లు పెంచినట్లు ఆయన తెలిపారు. రెపో రేటు పెంపుతో మళ్లీ పెరగనున్న వడ్డీ రేట్లు పెరగనున్నాయి. దీంతో రుణ ఈఎంఐలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు కూడా అంచనా వేస్తున్నారు. ఆర్బీఐ రెపో రేటును పెంచడం ఇది వరుసగా ఆరోసారి. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు శక్తికాంత్ దాస్ చెప్పారు. దీంతో రెపో రేటు 6.5 శాతానికి చేరుకున్నది. కొన్ని నెలల క్రితం ఉన్న ప్రపంచ ఆర్థిక స్థితి ఇప్పుడు లేదని, చాలా వరకు పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ప్రగతి కనిపిస్తోందని, కానీ ద్రవ్యోల్బణం స్వల్ప స్థాయిలో ఉన్నట్లు దాస్ వెల్లడించారు. 2023-24లో నాలుగవ క్వార్టర్‌లో ద్రవ్యోల్బణం సగటున 5.6 శాతం ఉండే అవకాశాలు ఉన్నట్లు దాస్ చెప్పారు. ఈ ఏడాది వాస్తవ జీడీపీ 6.4 శాతంగా ఉంటుదని ఆయన అన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో అంతా మాయ

- ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పాలన
- బడ్జెట్ అంచనాల్లో రూ.70 వేల కోట్లకు అందని లెక్కలు
- బడ్జెట్ చర్చలో దుయ్యబట్టిన సిఎల్పీ నేత భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి8 (ప్రజామంటలు):** ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన రాష్ట్రంలో పాలన ఆగమైందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. తలసరి ఆదాయం పెరిగిందని ప్రభుత్వం.. రూ.5 లక్షల కోట్ల అప్పులు ఎందుకయ్యాయో చెప్పాలని నిలదీశారు. బడ్జెట్‌పై చర్చలో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారా బట్టారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెఘా కృష్ణారెడ్డి, మై హోం రామేశ్వర్ రావు, బండి పార్థ సారథి తదితరుల ఆస్తులు పెరిగాయే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. గల్లీకో బెల్ట్ షాపు పెట్టి రాష్ట్రాన్ని మత్తులో ముంచారని భట్టి ఆరోపించారు. ప్రైవేట్ స్కూల్లో కూడా ఫీజుల నియంత్రణ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. కనీసం ప్లే గ్రౌండ్ కూడా లేని స్కూకులక్షల్లో ఫీజులు వసూలు చేయడంపై భట్టి ఫైర్ అయ్యారు. నారాయణ, శ్రీచైతన్య సంస్థలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర చేసిన సమయంలో ప్రజా సమస్యలు చాలా వరకు తెలుసుకున్నానని భట్టి అన్నారు. ఉండేందుకు ఇల్లు కూడా లేని వారి కష్టాన్ని కళ్లారా చూశానన్నారు. ప్రియాంక అనే యువతి ఆవేదనను గుర్తు చేసుకున్న ఆయన.. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. పేదలకు భూ పంపిణీ చేయాల్సింది పోయి.. పంపిణీ చేసిన భూమిని ప్రభుత్వమే లాక్కుం టోందని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలో భూమిని లాక్కొని.. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఎలాట్లను చేసి అమ్ముతోందని భట్టి ఆరోపించారు. రాష్ట్ర బ్జడెట్‌పై ప్రజలు పెట్టుకున్న ఆశలను నిరాశ పరిచారని, అంకెలు పెద్దగా ఉన్నాయి.. కేటాయింపులు చిన్నగా ఉన్నాయి.. అంటూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. అంకెలలో పెద్ద గారడీ ఉందని.. ట్యాక్స్ రెవెన్యూ రూ. 40 వేల కోట్ల పెరుగుదల చూపించారని.. పన్నులు పెంచ కుండా ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్రం గ్రాంట్స్ రూ. 10వేల కోట్లకు మించడం లేదని.. అయినా రూ. 40 వేల కోట్లు చూపించారన్నారు. బడ్జెట్‌లో రూ. 70 వేల కోట్లు అంచనాలకు అందడం లేదన్నారు. తలసరి ఆదాయం పెరిగిందని ఏ లెక్క ప్రకారం చెప్తున్నారని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. రాష్ట్రంలో కొంత మంది తలసరి ఆదాయం మాత్రమే పెరిగిందని. పేదలు ఇళ్ళ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారన్నారు. ఆదాని వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసిందని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ కార్డు రాష్ట్రంలో ఎక్కడా పనిచేయడం లేదన్నారు.

## హసన్ పర్తి డివిజన్ ఉపాధ్యక్షులుగా బేరే యాదగిరి



**భీమదేవరపల్లి డిసెంబర్ 08 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి డివిజన్ ట్రస్మా ఎన్నికలు మండలంలోని ఎస్.పి.ఆర్. స్కూల్లో శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హసన్ పర్తి డివిజన్ ఉపాధ్యక్షులుగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ న్యూ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ బేరే యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, తనను ఉపాధ్యక్షులు నియమించిన డివిజన్, జిల్లా, రాష్ట్ర భాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి ట్రస్మా బాధ్యులు కొండబత్తిని రాజేశం, అచ్చ అశోక్, చెప్యాల గోపాల్ రెడ్డి, దస్తరి ఉమామహేశ్వర్, మల్లేశం, రమేష్, సురేష్ యాదగిరిని అభినందించారు.

### ఆలయ ఉద్యోగిపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ

## నల్లబ్యాడ్జిలతో అర్చక సిబ్బంది నిరసన

**కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానములో సిబ్బంది నిరసన**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** దేవాదాయ ధర్మాదాయశాఖ ఖమ్మం జిల్లాలో పని చేయుచున్న దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమతపై ఓ ప్రజాప్రతినిధి పీఏ



అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల మనస్థాపము చెంది ఆత్మహత్యకు ప్రయత్నించింది. సదరు ఉద్యోగికి సంఘీభావం తెలియజేస్తూ కొత్తకొండ ఆలయ అర్చక సిబ్బంది, ఈఓ బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈఓ కిషన్ రావు మాట్లాడుతూ%ూా%. విధి నిర్వహణలో నియమాల ప్రకారం వెళుతున్న మహిళా ఉద్యోగిని అవమానపరచడం హేయమైన చర్య అని అన్నారు. సదరు వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

### విఘ్నేశ్వర పూజ అష్టోత్తర 108

## కలశస్థాపన, రుద్ర హెూమం, కలశాభిషేకం

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం 9వ వార్షికోత్సవం సందర్భంగా విఘ్నేశ్వర పూజ అష్టోత్తర 108 కలశ స్థాపన, రుద్ర హెూమం కలశాభిషేకం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ



అప్పయ్య శాస్త్రి సిద్ధాంతి శ్రీకృష్ణమాచార్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, రామిని శ్రీనివాస్, అల్లాడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి ఐత శ్రీనివాసులు, సభ్యులు మారం శ్రీనివాస్, టి. బాలాచారి, బచ్చు రమేష్ యమసాని శ్రీనివాస్, మల్లికార్జున్, సముద్రాల హనుమంతరావు, ఎర్రం ప్రసాద్, వంగపల్లి ప్రభాకర్, ముప్పారపు సాయి కిషోర్, లగిశెట్టి శంకర లింగం, వజనపల్లి వరప్రసాద్, గంగిశెట్టి నాగభూషణం, మాదంశెట్టి లక్ష్మీనారాయణ, దిడిగం కృష్ణమూర్తి, పూజారి శివరాజు, శర్మ ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

### పద్మశాలి ఆత్మగౌరవ సభ

## సమాలోచన సమావేశం

**మెట్ పల్లి ఫిబ్రవరి 8 (ప్రజా మంటలు):** మెట్ పల్లి 11 జిల్లాల పద్మశాలి అధ్యక్ష కార్యదర్శులు, పద్మశాలి నాయకుల సమావేశం జరిగింది, నిజామాబాద్,కామారెడ్డి జగిత్యాల్, పెద్దపల్లి, మంచిర్యాల్, ఆసిఫాబాద్, అదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట్, కరీంనగర్ పది జిల్లాలకు సంబంధించిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా




కార్యవర్గ సభ్యులతో మెట్ పల్లిలో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్లో పద్మశాలి ఆత్మగౌరవ సభ సమాలోచన సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో 2 లక్షల మంది పద్మశాలి కుటుంబ సభ్యులతో పద్మశాలి ఆత్మగౌరవ సభను పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ యొక్క సభకు చైర్మన్ గా బస్వా లక్ష్మి నర్సయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో భోగ వెంకటేశ్వర్లు, సాంబారి ప్రభాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మిగతా జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ టాపర్లుగా 'ఎన్ఎస్వి' విద్యార్థులు

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మూడవ మరియు ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు. బీఎస్సీ విభాగంలో బొక్కల ఐశ్వర్య 9.75 సిజిపిఏతో యూనివర్సిటీ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.




అలాగే వరుస స్థానాల్లో ఆర్మూర్ అనూష 9.54 సిజిపిఏ తో రెండవ స్థానంలో మరియు ఎద్దండి రచన 9.44, ముద్దమ ల్లేశ్వరి 9.41, కడకుంట్ల కావేరి 9.4, మాదాసు సంఘవి 9.24, కొప్పు రమ్యశ్రీ 9.19, సబ్బు సుమలత 9.16, అలిశెట్టి ప్రణయ 9.16, కాసెట్టి ప్రియాంక 9.15, పాతక్ వైష్ణవి 9.14, నాగ మల్లేశ్వరి 9.13, మాదం శిరీష 9.11, సాహితీ 9.10 కోరేపు నవీన 9.06 సిజిపిఏ కైవసం చేసుకొనగాబీ బీఎస్సీ లైఫ్ సైన్స్ విభాగంలో సన ఫిరోజ్ 9.14 సిజిపిఏబీ బీకాం విభాగంలో అంగారకుల మానస 8.99 జీపీఏ తో యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు. అదే విధంగా 9.0 పైన 18 మంది విద్యార్థులు, 8.5 జీపీఏ పైన 25 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. అలాగే ఓవరాల్ గా కళాశాల 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ యాద రామకృష్ణ మరియు అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీపాద నరేష్ పాల్గొని యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన విద్యార్థులను అభినందించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ 5వ సెమిస్టర్ లో యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించిన బొక్కల ఐశ్వర్యను ప్రత్యేకంగా అభినందించారు. యూనివర్సిటీ స్థాయి ఫలితాలు రావాలంటే ఒక ప్రణాళిక ప్రకారం చదివితేనే సాధ్యమవుతుందని ఇలాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదివి వారి తల్లిదండ్రు లు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్న విద్యార్థులు డిగ్రీతో పాటు గా పీజీ ప్రవేశ పరీక్షలపై ఒక ప్రణాళిక ప్రకారం చదివి మంచి ర్యాంకులు సాధించాలని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ విద్యార్థులకు కార్పొరేట్ రంగంలో అత్యధిక ప్రాధాన్యత ఉందని దానికి నిదర్శనమే ప్రస్తుత ఫైనల్ ఇయర్ చదువుతున్న జయసింహ మరియు వైష్ణవి అనే విద్యార్థులు జెన్పాక్ట్ కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగాలు సాధించడం, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా డిగ్రీ ఫైనల్ ఇయర్ లోనే కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక టాస్క్ తరగతులను ఉపయోగించుకొని కార్పొరేట్ రంగ సంస్థల ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ యాద రామకృష్ణ, అకాడమీ కోఆర్డినేటర్ శ్రీపాద నరేష్, కళాశాల ప్రిన్సిపల్ గోపు మునిందర్ రెడ్డి, మరియు అధ్యాపక బృందం ఉత్తమ సిజిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

### డబుల్ బెడ్ రూమ్ ఏసి రెడ్డి కాలనీలో

## క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం అభినందనీయం

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని 5వ వార్డు ఎల్లంల రోడ్డు ఏసీ రెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనిలో మున్సిపల్ అధికారులు క్రీడా వ్యాయమ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడం అభినందనియమని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ూా%. చిన్న వయసులోనే అధిక బరువులు, బీపీ, షుగర్లు, థైరాయిడ్లు లాంటి రకరకాల సమస్యలతో హాస్పిటల్ లలో వేల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకొని, కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని, ఇరవై ఏళ్లు 30 ఏళ్ళు వాళ్లు 50 ఏళ్లు 60 ఏళ్ల లెక్క కనబడుతున్నారని, వ్యక్తి మానసిక ఉల్లాసానికి దేహ దారుఢ్యం, అభివృద్ధికి క్రీడా స్థలాలు ఉపయోగపడతాయని అన్నారు. సందర్భంగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ను కోరిన సందర్భంగా సానుకూలంగా స్పందించి నూతనంగా ఏర్పడిన డబల్ బెడ్ రూమ్ కాలనీ మోడల్ కాలనీగా తీర్చిదిద్దడం కోసం, కృషి సహాయం సహకార అవసరమని చెప్పి కోరిన సందర్భంగా ఈ మధ్యకాలంలో కొన్ని ప్రభుత్వ కార్యక్రమాలు ఇక్కడ చేపడుతున్నారన్నారు. అభివృద్ధికి కృషి చేసిన వీరికి డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్,



జెగ్రిపోతుల యాక స్వామి, మారబోయిన మల్లయ్య, వేణు బూడిద సత్తయ్య, ప్రమీల సినేటి లక్ష్మీ, తాళ్లపల్లి అనిత, నాగవల్లి రవి నర్సమ్మ, రవి దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ రైతు గడ్డం జలపతి రెడ్డి మృతి

### న్యాయవాది దామోదర్ రావు ను వెంటనే అరెస్ట్ చేయాలి

### ఎస్పీని కోరిన బిఎస్పీ నేతలు

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** నర్సింగాపూర్ రైతు గడ్డం జలపతి రెడ్డి మృతికి కారణమైన న్యాయవాది దామోదర్ రావు ను వెంటనే అరెస్టు చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, జిల్లా ఇంచార్జ్ మద్దెల నారాయణ జిల్లా ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ రైతు జలపతి రెడ్డి కుటుంబీకులను పరామర్శించిన అనంతరం ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బిఎస్పీ నేతలు జిల్లా ఎస్పీ భాస్కర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పుప్పాల లింబాద్రి, నారాయణ లు మాట్లాడుతూ రైతు జలపతి రెడ్డి కుటుంబానికి బిఎస్పీ పార్టీ అండగా ఉంటుందని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రకటించారన్నారు. మృతుడు జలపతి రెడ్డి తన వీడియో కాల్ లో వకిల్ దామోదర్ రావు చేసిన అన్యాయం క్లుప్తంగా పేర్కొన్నారన్నారు. జలపతిరెడ్డి మృతికి కారణమైన దామోదర్ రావు ను వెంటనే అరెస్టు చేయాలని లేకుంటే బిఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు జలపతిరెడ్డి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం



ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు దేవిసింగ్ రాథోడ్, జిల్లా బివిఎఫ్ కన్వీనర్ తిరుపతి తోపాటు పలువురు ఉన్నారు.

### పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది యువతను మార్చడమే లక్ష్యంగా యూత్ ట్రాన్స్ ఫౌండేషన్ మిషన్ ఇన్స్పైర్. ఇగ్నైట్ కార్యక్రమం నిర్వహిస్తోందిని వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రావణ్ కుమార్ మనోజ్ అన్నారు మాజీ రాష్ట్రపతి ప్రపంచ విద్యార్థి నాయకుడు డా, ఏ పీ జే అబ్దుల్ కలాం స్ఫూర్తితో కలలు కనండి ఆ కలలు సాకారం చేసుకోండి అనే సూక్తి వచనాలు విద్యార్థులకు ప్రేరణనిస్తమని, కలాం ఆశయ సాధన ప్రతి విద్యార్థి బాధ్యత కావాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు అన్నారు. ప్రతి విద్యార్థి మెదడులో జ్ఞానం మాత్రమే నింపుకోవాలని చదువుపై మాత్రమే దృష్టి పెట్టాలని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాలో టాపర్ గా రాణించిన విద్యార్థికి 20 వేల నగదు ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు. ఉపన్యాస కలలో అనర్గళంగా మాట్లాడిన జూనియర్ కళాశాల విద్యార్థులు ముక్తి ప్రసాద్, భవాని అంజలి లకు మెచ్చుకోలుగా నగదు బహుమతులు అందజేశారు. అనంతరం జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్



కమిటీ చైర్మన్ పెండ్యాల మమత, బీఆర్ఎస్ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇన్చార్జి కేదారి గీత, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, యూత్ అధ్యక్షులు అలీ ఖాన్, మండల మహిళా నాయకులు కుంభం పద్మ, మండల నాయకులు అన్కారి ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తి సోమేశ్వరాలయం గుట్ట కేంద్రంగా

## 5000 ఏళ్ల కింద ఆది మానవులు జీవనం

**డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తిలో సోమేశ్వరాలయం ఉన్న గుట్ట కేంద్రంగా ఐదు వేల ఏళ్ల కిందటి ఆదిమానవులు జీవించినట్లు డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి సందర్శించి ఆది మానవుల చారిత్రక



ఆధారాలను గుర్తించారు. ఆ విషయాలను జనగామలో పంచుకున్నారు. ఎదురుగా చెరువు కట్ట పైన ఒక పరువు బండ ఉన్నది. ఈ బండపై కొత్తరాతి యుగానికి చెందిన సుమారుగా 5 వేల ఏళ్ల కిందటి రాతి పనిముట్లు తయారు చేసుకున్న పరిశ్రమ ఉంది. అందుకు గుర్తుగా అక్కడ ఒకేచోట 17 లోతైన మరియు పొడవైన గ్రూవ్స్ ఉన్నాయి. ఈ గ్రూవ్స్ తెలంగాణలో సిర్రగోని ఆడేటప్పుడు త్రవ్వుకునే బద్దుల వలే ఉంటాయి. వీటిని బట్టి ఇక్కడ చరిత్ర పూర్వ యుగం నాటి నుండీ మానవులు వ్యవసాయం చేసుకున్నారని చెప్పవచ్చు. ఈ చారిత్రక ఆధారాలను పురావస్తు శాఖ, దేవాలయ ట్రస్టు వీటిని పరిరక్షించుకోవాలి. సోమన స్మారక మందిరం వద్ద మ్యూజియం ఏర్పాటు చేస్తే పాలకుర్తి పర్యాటక ప్రాంతం చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతుంది. వినోద, విజ్ఞాన యాత్రలకు అనువుగా ఉంటుందని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## జనగామలో కళ్ళ జత సేకరణ

**జనగామ ఫిబ్రవరి 8 (ప్రజామంటలు):** జనగామ పట్టణానికి చెందిన జైన యాదగిరి (65), అనారోగ్యంతో చనిపోగా వారి కుమారుడు జైన



రమేష్ అంగీకారంతో కళ్ళ జతను సేకరించి ఎల్. వి. ప్రసాద్ ఐ హాస్పిటల్, హైదరాబాద్ పంపారు. ఈ కార్యక్రమము రీజియన్ ఛైర్మన్ డాక్టర్ లయన్ గంగి శెట్టి ప్రమోద్ కుమార్ అధ్వర్యంలో సేకరణ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చార్టర్ మెంబర్ లయన్ పజ్జురి గోపయ్య మాట్లాడుతూ.... ఎవరైనా చనిపోతే 8 గంటల లోపున తెలుపాలని, ఉరికే మట్టిపాలు చేయడం వృద అవుతుందని, జైన రమేష్ తండ్రి కళ్ళు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో లయన్ కృష్ణ జీవన్ బజాజ్, అధ్యక్షుడు కుతాటి ఉప్పల య్యా, కార్యదర్శి చిదురాల బాబు, కాసం అంజయ్య, ఎడమ సంజీవ రెడ్డి, కృష్ణారెడ్డి, పజ్జురి జయహరి, మర్యాల అశోక్, గందె వేణు, బిజ్జాల నవీన్, గట్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయాలని డాక్టర్ బోళ్లపల్లి క్రిష్ణ కోరారు. జనగామ జిల్లా కేంద్రంలో కేవీపీస్ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం మాట్లాడారు. పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, పల్లెర్ల లలిత, మారపాక రమేష్, కలకోట ప్రభాకర్, జిల్లపెల్లి పవిత్ర, పసుల శోభ, కలకోట శ్రీను.

## బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి

**జనగామలో ఎస్.ఎఫ్.ఐ. రాస్తారోకో**

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో పెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి చూపించిందని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగ సందీప్, బానోతు ధర్మభిక్షం డిమాండ్ చేశారు. బుధవారం భారత




విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొదల లవకుమార్, భూక్యా యాకన్న, మోహన్ అరవింద్, సురేష్, దేవేందర్ పాల్గొన్నారు.

# వ్యవసాయ ఆధారిత బడ్జెట్ రావాల్సిందే!

దేశంలో ఆహారధాన్యాల సేకరణ,వ్యవసాయ విధానంలో మార్పులు రానంత వరకు ..వాటి ధరలు అనూహ్యంగా పెరుగుతూనే ఉంటాయి. వ్యవసాయ, అనుబంధ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, ఆహారధాన్యాల దిగుమతులను పూర్తిగా తగ్గించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. అందుకే ఎంతగా శ్రమించినా రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కవు. ఇప్పుడు జరుగుతున్నది కూడా అదే. కార్పోరేట్ దిగ్గజాలకు ఇస్తున్న ప్రాధాన్యం మన దేశంలో రైతులకు ఇవ్వడం లేదు. ఆదానీ, అంబానీలకు మద్దతు ఉన్నంత మాత్రాన దేశం అభివృద్ధి చెందదు. సామాన్య రైతులను ఆధారం చేసుకుని మన విధానాలు మార్చుకోవాలి. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు ఎప్పుడూ మోసోపోతూనే ఉన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉంది. సాగు చట్టాలను రద్దు చేసుకున్నట్లు ప్రకటించినా..రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకో లేదు. నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలను పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయలేదు. నిజానికి ఈ రెండు రంగాలను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. అలాగే దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరగాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. గోదాముల్లో పేరుకు పోతున్న ధాన్యం ప్రజలకు అందడం లేదు. దేశంలో నేటికీ పేదప్రజలు ఆకలితో అలమటిస్తున్న దుర్భర పరిస్థితులు దాపురించాయి. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. వీరంతా తమ ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. అంటే ఈ రంగాలను కూడా పేదలకు చేరువ చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొం దించడం జరగాలంటే ప్రజాసంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహార ధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి. కానీ ప్రజల కొనుగోలుశక్తి లేకపోవడంతో అధిక ధరలు దాడి చేస్తున్నాయి. నిజానికి సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని బడ్జెట్‌లో సంక్షేమ రంగాలకు గతంలో ఉన్న కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది. తలసరి వాస్తవ వినిమయంలో పెరుగుదల 5శాతం కన్నా తక్కువగానే ఉంది. ఇది జిడిపి వృద్ధి రేటు కన్నా తక్కువ. ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను రూ.60వేల కోట్లకు తగ్గించడం ద్వారా గ్రామాల్లో పనులను నియంత్రించబోతున్నారు. దీంతో ప్రజలకు ద్రవ్యవిని మయం కాకుండా పోతున్నది. దశాబ్దం క్రితం ఈ పథకాన్ని తీసుకొచ్చినప్పుడు ఆ పథకానికి కేటాయించినది రూ.1,12,000 కోట్లు! దీనిని బట్టి ఈ పథకాన్నే మొత్తంగా ఎత్తేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవహరి స్తోందని స్పష్టం ఔతోందన్న విమర్శలు ఉన్నాయి. దేశంలో



81 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చాలా గొప్పగా ప్రచారం చేసుకుం టోంది. కాని గత బడ్జెట్‌తో పోల్చితే ఈ సారి ఆహార సబ్సిడీకి కేటాయింపుల్లో 31 శాతం తగ్గించారు. అలా తగ్గించినదాంట్లో 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలను అందించడం అంటే తక్కిన పేదలకు అందాల్సిన ఆహార సబ్సిడీలో మరింత ఎక్కువగా కోత పెట్టడమే కాగలదు. విద్య, వైద్యం రంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారు. కాని పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఫలితంగా ఈ రంగాలు వాస్తవం గా గతం కన్నా తక్కువ కేటాయింపులనే పొంద నున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయో గించుకోవడం కాని, మౌలిక వసతులను సంపూర్ణంగా ఉపయోగించుకో గలగడం కాని జరగడం లేదు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థ మనుగడ కూడా ప్రమాదంలో పడిపో తుంది. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడనంత కాలం ఆర్థిక వ్యవస్త చితికి పోతూనే ఉంటుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరగనంత కాలం ఈ పరిస్థితి తప్పదు. ప్పుడు ఈ ఆర్థికవృద్ధి లక్ష్యానికే అర్థం లేకుండా పోతుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపుల్లో కోత పడిందో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజాసంక్షేమం విషయంలో వెనకాడతాయి. ఆర్థిక వసరులను ఈ విధంగా కావాలనే కేంద్రం చేతుల్లో మరింత ఎక్కువగా ఉంచుకోవడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను కేంద్రం మరింత బలహీనపరుస్తోంది. ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం వలన నేరుగా శ్రామిక ప్రజలు లబ్ది పొందుతారు. ప్రజా సంక్షేమానికి చేసే ఖర్చు ఆర్థిక వ్యవస్థ మీద చేసిన ఖర్చుకి మించి కొన్ని రెట్లు ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. అదే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు చేస్తే ఆ విధమైన ప్రభావం ఉండదు. అంటే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు పెంచడం కన్నా సంక్షేమం మీద ఖర్చు పెంచితే ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎక్కువ ఉపాధి కల్పన జరుగుతుంది. పెట్టుబడి వ్యయం కోసం కేటాయించిన దాంట్లో ఎక్కువభాగం యంత్రాల, టెక్నాలజీల కొనుగోళ్ళ కోసం విదేశాలకు తరలిపోతుంది. ఆ మేరకు ఉపాధి కల్పన జరగకుండా పోతోంది. అందుచేత పెట్టుబడి వ్యయాన్ని పెంచినంత మాత్రాన దేశంలో ఉపాధి కల్పన జరిగిపోతుందని అనుకోరాదు. దేశీయంగా ఆ పెట్టుబడి వ్యయాన్ని వినియోగించగలిగిన పరిస్థితి ఉంటే మనదేశంలో ఉపాధి కల్పన పెరుగుతుంది. అంతేకాని విదేశీ దిగుమతులకోసం పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువ కేటాయిస్తే ఉపాధి అదనంగా పెరిగేది చాలా స్వల్పమే. నిజంగా ఉపాధి కల్పనను పెంచాలని అనుకుంటే విదేశీ దిగుమతుల నుండి దేశీయ ఉత్పత్తులకు మరింత ఎక్కువ రక్షణ కల్పించాలి. బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయాన్ని బాగా పెంచినందువలన దిగుమతులు పెరుగుతాయి. దాని ఫలితంగా విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు మరింత పెరుగుతుంది. మన రూపాయి విలువను ఎంత తగ్గించినా, ప్రపంచ వ్యాప్త ఆర్థిక మాంద్యం కారణంగా ఎగుమతులలో వృద్ధి లేదు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా కార్యాచరణ జరగాలి. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలపాలకు ప్రాధాన్యం పెరగాలి. అలా జరగాలంటే వ్యవసాయం, అనుబంధ రంగాలను ఆదుకోవాలి.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

### భాధ్యత

రామకృష్ణయ్య-సుశీలమ్మ దంపతులకు నలుగురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. ప్రైవేటు టీచర్‌గా పిల్లలకు ట్యూషన్లు చెబుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఊరిలో అందరికీ తలలో నాలుకలాగా మసలుకునే వాడు. కానీ రామకృష్ణయ్య కు వచ్చే డబ్బులు ఎంత మాత్రం కుటుంబాన్ని నడపడానికి సరిపోయేది కాదు. సుశీలమ్మ బీడీలు చూడుతు, వేడి నీరుకు చన్నీళ్ల మాదిరిగా భర్తకు సహాయపడేది.తన పిల్లల్ని మాత్రం చక్కగా చదివించేవాడు.వారిని గొప్పగా చూడాలని



రామకృష్ణయ్య స్వప్నం. చదువుల్లో మాత్రం వారందరూ సరస్వతి పుత్రులే.

కొన్ని రోజుల తర్వాత రామకృష్ణయ్యకు ఆరోగ్యం ఎంత మాత్రం సహకరించడం లేదు . అనారోగ్యంతో మంచాన పడ్డాడు. వెంటనే పట్నంలో పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని లక్షల డబ్బులు ఖర్చు పెడితేనే బతుకుతాడని డాక్టర్లు చెప్పారు. పాపం ఆ కుటుంబాని ది దిక్కుతోచని పరిస్థితి. తండ్రి పరిస్థితి చూసిపెద్దకొడుకు స్వామి ఎంతో తల్లడిల్లిపోయాడు. తన తండ్రిని బతికించుకోవాలని, ఏదో ఒకటి చేయాలని, డబ్బులు సమకూర్చుకోవాలని , తండ్రి ఆరోగ్యానికి మంచి వైద్యం అందించాలని మనసులో అనుకున్నాడు. ఆరోజు రాత్రి అంతా బాగా ఆలోచించాడు. ఎంతకు నిద్ర రాక ఆలోచనలలో మునిగిపోయాడు పెద్దకొడుకు స్వామి.

తెల్లవారి ఊరిలో తనకు తెలిసిన దుబ్బయ్య శెట్టి దగ్గరికి వెళ్లి, అతని కాళ్ళ మీద పడి తనకు వెంటనే రెండు లక్షల రూపాయలు కావాలని, నా తండ్రి ఆరోగ్యం బాగాలేదని, తన బాధను ఏకరువు పెట్టాడు. డబ్బులను మీ కొట్లో నేను పనిచేసి మొత్తం రెండు లక్షలు తీర్చేస్తానని మాట ఇచ్చాడు. పాపం శెట్టి గారు చలించిపోయి, రెండు లక్షల రూపాయలు వెంటనే ఇచ్చేశాడు. మీరు చేసిన సహాయాన్ని జీవితాంతం రుణపడి ఉంటానని, కృతజ్ఞత తెలిపి స్వామి తన తండ్రి వైద్య సేవలకు పట్నంకు వెళ్లి బాగు చేయించాడు. విధి వక్రీకరించింది. రామకృష్ణయ్య తుది శ్వాస విడిచాడు. ఇది ఆ కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది.

భర్త మరణించాక, సుశీలమ్మ తనకు ఆరోగ్యం సహకరించడం లేదని, తన పెద్ద కొడుకు స్వామికి వివాహం చేయాలనుకున్నది. కానీ అందుకు స్వామి నిరాకరించాడు. తమ్ముళ్లను చెల్లెలను చదివించి, వారు స్థిర పడ్డాకే, వారి పెళ్లిళ్లు చేసిన తర్వాతే తన వివాహం చేసుకుంటాను అన్నాడు. కొడుకు నిర్ణయానికి ఆశ్చర్యపోయింది సుశీలమ్మ.

పెద్ద కొడుకు స్వామి రెండు లక్షల రూపాయల అప్పును తీర్చాలి. తమ్ముళ్లను చెల్లెలను చదివించాలి.. వారికి పెళ్లిళ్లు చేయించాలి. కాబట్టి చదువు మానేసి దుబ్బయ్య శెట్టి కొట్టులో పనికి కుదిరాడు. రాత్రింబవళ్లు కష్టపడి తొందరలోనే అప్పు తీర్చేశాడు. తండ్రి గారి కోరిక మేరకు తమ్ముళ్లకు, చెల్లెళ్లకు మంచి చదువు చెప్పించి ,వారిని మంచి స్థాయిలోకి తీసుకొచ్చాడు. అంతేకాకుండా మంచి సంబంధాలు చూసి వివాహం జరిపించాడు. ఇది చూసిన తల్లి సుశీలమ్మ పెద్దకొడుకు ఉదయానికి ఆనంద భాష్పాలు కార్చింది.

ఇంటికి పెద్దన్నయ్యగా తండ్రి బాధ్యతలన్నీ తీర్చేశాడు .ఇప్పుడు తల్లి సుశీలమ్మ నాయనా నువ్వు అనుకున్న ప్రకారం తమ్ముళ్లు, చెల్లెలు స్థిరపడ్డారు. నువ్వు కూడా చక్కటి అమ్మాయిని చూసి పెళ్లి చేసుకో అన్నది. దగ్గరి బంధువుల అమ్మాయిని చూసి వివాహం చేసుకొని ఇంటికి పెద్దన్నయ్యగా, తమ్ముళ్ళను చెల్లెలను ప్రేమగా చూసుకుంటూ జీవితాన్ని గడుపుతున్నాడు స్వామి.

- యాదవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట, 9441762105

# కెమెరాకే ట్రిక్కులు నేర్పిన రాజన్‌బాబు


## ఫిబ్రవరి 9... కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు జయంతి


అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యా లు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటో తో చెప్పడం సాధ్యం. అంతటి శక్తి వంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫోటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం.





బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగష్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణం లో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న అవిభక్త కరీంనగర్, నేటి జగిత్యాల జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయ డం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు, మంచి చిత్రకారుడు కావల్సి ఉండ గా, కుంచె నుండి కెమేరాకు మార డం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రా లు పెక్కుమంది ప్రశంసలు అందు కొని రాజన్ లోని ఛాయాగ్రాహ కుడిని





వెలికి తీసింది. హైదరా బాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రాహ కుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడయి, కళాశాల యాజమాన్యం మెప్పుపొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. తరువాత ఇక్రిశాట్‌లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దారు.

ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయా చిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయా గ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు.

డిజిటల్ ఛాయా గ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్ రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయ టానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయ నిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటొషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భు తాలు చేశారు. తన కళా నైపుణ్యం తో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శిం చి, పలువురి ప్రశంసలందు కున్నారు. రాజన్ తీసిన నగ్న చిత్రా లలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠా లలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన Hasselblad-medium-format camera కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా Asahi Pentax నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ Canon 400D వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందులోని వ్యాకరణమే Composition, Color, Space, Form, Proper Exposure, Angle and Light అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయా గ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరాబాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫోటోగ్రఫీ కళా కారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# సరిహద్దులు దాటుతున్న చౌకబియ్యం

ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు చేపట్టినా ఆగడం లేదు. కిలోకే బియ్యం రావడంతో అనేకులు వీటి జోలికి పోవడంలేదు. తమకు వచ్చిన బియ్యాన్ని



షాపుల వద్దే పదిరూపాయలకు చొప్పున అమ్మేసు కుంటున్నారు. రేషన్ డీలర్లు సైతం కార్డుదారుల నుంచి ఎక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిల్లా నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు సైతం అక్రమంగా రవాణా అవుతోంది. గిరిజన ప్రాంతాల్లో దుకాణదారులు బియ్యాన్ని తీసుకొని బదులుగా ఇతర నిత్యావసర వస్తువులను ఇస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు లారీల ద్వారా రేషన్ బియ్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తారు. ఈ బియ్యాన్ని పెద్ద ఎత్తున తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించింది. వీరు క్రమంగా చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా, మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలు వివరాలను సేకరిస్తున్నారు. పంటల అక్రమ నిల్వలను సైతం పరిశీలిస్తారు. అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టే అవకాశాలు ఉండవు. ఎంఎల్ఎస్ పాయింట్లలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేసే వాహనాల్లో జీపీఎస్ పరికరాల ను అమర్చారు. ఫలితంగా రేషన్ వస్తువులు సక్రమంగా దుకాణాలకు చేరే అవకాశాలున్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు రేషన్ దుకాణాల డీలర్లు లబ్ధిదారులకు బియ్యం సరఫరా చేస్తారు. ఈ బియ్యం తీసుకుంటున్న కొంతమంది వినియోగిస్తుండగా, మరికొందరు అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. పౌరసరఫరాల శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సైతం రేషన్ దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని కిరాణ దుకాణా ల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తున్నాయి. గతంలో ప్రభుత్వం నలుగురు విశ్రాంత అధికారులతో పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీరు క్రమంగా చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను పరిశీలిస్తారు.

బియ్యం, ఇతర వస్తువులు అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన బియ్యం రీసైక్లింగ్ అయి సన్నబియ్యం రూపంలో పాఠశాలలు, వసతిగృహాలకు మరలకుండా చర్యలు తీసుకుంటారు. పౌరసరఫరాలశాఖకు మిల్లర్లు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుండగా, వారు రైతుల వద్ద కొనుగోలు చేసిన బియ్యం వివరాలను సైతం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సేకరిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదల కు పంపిణీ చేసే ఇతర వస్తువులు దుకాణాలకు చేర కుండా నిఘా ఉంచుతారు. పంటల అక్రమ నిల్వలపై సైతం వీరు గుర్తిస్తారు. వీరు ప్రతి నెలా ఇందుకు సంబంధించిన నివేదికను ఉన్నతాధి కారులకు అందజేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటారు. అయితే ఎవరెన్ని చర్యలు తీసుకున్నా స్మగ్లర్లు దందా వీడడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

# ధృడసంకల్పమే... విజయానికి నాంది!

విజయవంతమైన జీవితానికి అవసరమైనదంతా మనిషి మనసులో కలిగే కుతూహలం మీదనే ఆధారపడి ఉంటుంది. కుతూహలం వల్లనే ప్రశ్నించే మంచి లక్షణం విద్యార్థిలో కనిపిస్తుంది. దానివల్లనే జ్ఞాన తేజస్సు ఆవిర్భవిస్తుంది. మనం ఎదుర్కొనే ప్రతి సమస్య వెనకా ఓ అవకాశం దాగి ఉంటుంది. అది తెలుసు కోవాలన్న కుతూహలం ఉంటే చాలు. ఉన్నదాంతో సంతృప్తి చెందడం మంచిదే కాని- జ్ఞానప్రాప్తి విషయంలో మాత్రం తపన ఎంతైనా అవసరం. ఇష్టంగా చేసే పనికి సమయం లేకపోవడమంటూ ఉండదు. కావలసింది ధృఢసంకల్పం. ఏకాగ్రత, ఆలోచనల వల్ల ఆ నైపుణ్యం సిద్ధిస్తుంది. ఒకదారి మూసుకు పోయినప్పుడు జీవితంలో మరోదారి తెరచుకొంటుంది. ఉత్సుకతతో దాన్ని గుర్తించగల గడమే విజయ సూచకం. విజయసాధనకు



మూలమైన ఆత్మ విశ్వాసం, కృషి కుతూహలం వల్లనే లభ్యమవుతాయి. ఈ ప్రవృత్తి ప్రతి మనిషికీ అవసరం. అందుకే స్వశక్తిని విడిచి పరాధీనులమై దీనంగా జీవించడం అవమానకరం. మనిషి ఎప్పుడూ ధైర్యంగా నిశ్చయ భావంతో అడుగులు ముందుకు వేసి బతకాలని కోరుకుంటాడు. ఆత్మవిశ్వాసం, స్థిరత్వం- విజయాలకు, సంతోషకరమైన జీవితాలకు మార్గాలు. ఎవరో వచ్చి మన కష్టాలను తీరుస్తారని ఆశించడమంత అజ్ఞానం మరొకటి లేదు. తన శక్తియుక్తులపై మనిషికి నమ్మకం ఉండాలి. మనలోని ప్రాజ్ఞత, వనరులు, సాధన సామగ్రిని కూడగట్టుకొని పరులపై ఆధారపడకుండా అందుకొన్న విజయాలు ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. అప్పుడు మనకు మనమే యజమానులం. అలాంటి వ్యక్తిత్వం కలిగినవారు నిశ్శబ్దంగా నిస్సందేహంగా నిబ్బరంగా కలత చెందకుండా లక్ష్యాలను సాధిస్తారు. ఎలాంటి సవాళ్లనైనా ఎవరిపై ఆధారపడక ఎదుర్కొనేవాడే ధీరుడని శ్రీకృష్ణ పరమాత్మ బోధించాడు. మనలోని స్థిరసంకల్పమే నిజమైన బలం. ఆ శక్తిని ఆధారం చేసుకొని వనరులను సమకూర్చుకొని సాధించిన కార్యాలు సంతృప్తితో పాటు ఆత్మ బలాన్నిస్తాయి.

# జాతీయ వార్తలు

## కాంగ్రెస్ నేత బాలాసాహెబ్ థోరట్ శాసనసభ సీఎల్పీ పదవికి రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): మహారాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత బాలాసాహెబ్ థోరట్ కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత పదవికి రాజీనామా చేశారు. నాసిక్



లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల తర్వాత బాలాసాహెబ్ థోరట్, రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే మధ్య వాగ్వాదం జరిగింది. నిన్న బాలా సాహెబ్ థోరట్ కూడా నానా పటోలే విషయమై కాంగ్రెస్ హైకమాండ్‌కి లేఖ రాసి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పుడు థోరట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. బాలాసాహెబ్ థోరట్ మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. నానా పటోలేతో కలిసి పనిచేయలేనని లేఖలో పేర్కొన్నారు.

## ఉదయ్‌పూర్‌లో బజరంగ్ దళ్ కార్యకర్త హత్య

ఉదయపూర్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): ఉదయ్‌పూర్‌లో రాజు పర్మార్ అనే భజరంగ్ దళ్ కార్యకర్త తలపై కాల్చి చంపబడ్డాడు. స్థానికులు అతన్ని ఎంబీ ఆస్పత్రికి



తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇద్దరు దుండగులు అతడిని షాపు బయటికి పిలిచి కాల్పులు జరిపారు. అక్కడ వైద్యులు అతను మరణించినట్లు ప్రకటించారు. రాజు అలియాస్ రాజేంద్ర పర్మార్ (38 సంవత్సరాలు) భజరంగ్ దళ్ తూర్పు జిల్లా కన్వీనర్‌గా ఉన్నారు. ఆస్తి వ్యాపారం చేసేవాడు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు..ఋఋ

## మేయర్ ఎన్నిక సందర్భంగా 'ఆప్' పార్టీ నిరసన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): ఢిల్లీలో ఎంసీడీ మేయర్ పోరు ఇంటి నుంచి రోడ్డుకు, సుప్రీంకోర్టుకు వెళ్లింది. భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఈరోజు దీనదయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ ప్రధాన కార్యాల యాన్ని ముట్టడించేందుకు ప్రయత్నిం చింది. అప్పటికే పోలీసులు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను, కార్యకర్తలను అడ్డుకున్నారు. మేయర్ ఎన్నికను భారతీయ జనతా పార్టీ అనుమతించడం లేదని ఆమ్ ఆద్మీ



పార్టీ ఆరోపించింది. ఢిల్లీ ప్రజల తీర్పును బీజేపీ అవమానిస్తోంది. ఇది ప్రజాస్వామ్య ఖూనీ అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేసింది. మరోవైపు, భారతీయ జనతా పార్టీ కూడా ఆమ్ ఆద్మీ పార్టీని నిందించడం ద్వారా నిరసన వ్యక్తం చేసింది.

## హజ్ యాత్రికులకు బిజేపి ప్రభుత్వం 50వేల నజరానా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కొత్త హజ్ పాలసీ 2023 లో యాత్రికులకు 50వేల వరకు నజరానా ప్రకటించింది. భారత ప్రభుత్వం కొత్త పాలసీ ప్రకారం హజ్ అప్లికేషన్ ఉచితం. హజ్ యాత్రికులకు 50 వేల వరకు తగ్గింపు లభిస్తుంది. హజ్ యాత్రికులు గొడుగులు, షీట్లు మరియు సూట్‌కేస్‌లు వంటి వస్తువుల కోసం ఎలాంటి మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదు. హజ్ యాత్రికుల కోసం త్వరలో హజ్ యాత్ర ఫారాలు జారీ చేయనున్నారు. దేశంలోనే అత్యధిక సంఖ్యలో యాత్రికులు యూపీ నుంచి హజ్ యాత్రకు వెళుతున్నారు. ఇప్పుడు హజ్ వెళ్లే వ్యక్తి 50000 నుండి 60000 వరకు తక్కువ ఖర్చు తో హజ్ యాత్ర ముగుస్తుంది.

## బీహార్‌లో 2 కిలోమీటర్ల పొడవైన రైల్వే ట్రాక్ అపహరణ

పాట్నా ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): బీహార్‌లో వంతెనలు, రైల్వే ఇంజన్లు మరియు మొబైల్ టవర్ల చోరీలు చేసిన తరువాత, జిత్తులమారి దొంగలు ఇప్పుడు రైల్వే ట్రాక్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. మధుబనిలోని పండోల్ స్టేషన్ సమీపంలో రెండు కిలోమీటర్ల



పొడవైన రైల్వే ట్రాక్‌ను దొంగలు అపహరించారు. ఈ చోరీ ఘటనలో పోలీసులు, రైల్వే అధికారుల్లో కలకలం రేగింది. అందిన సమాచారం మేరకు దీనిపై దర్యాప్తు చేసేందుకు ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే విజిలెన్స్, ఆర్పీఎఫ్ బృందాలు దీనిపై విచారణ జరుపుతున్నాయి. లోహత్ షుగర్ మిల్లు కోసం పండోల్ రైల్వే స్టేషన్ నుండి రైల్వే ట్రాక్ వేయబడింది. చక్కెర కర్మాగారం మూతపడిన తర్వాత ఈ రైలు మార్గంలో రైళ్లు నడవలేదు. ఈ చోరీ ఘటనలో అధికారుల హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కారులో ఇరుక్కుపోయి, 11 కిమీ బాడీ స్లైడ్

### యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై మృతదేహం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): ఢిల్లీలోని కంజావాలా తరహాలో మధురలో మరో ప్రమాదం జరిగింది. ఇక్కడి యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై కారులో ఇరుక్కుపోయిన యువకుడి మృతదేహం దాదాపు 11 కిలోమీటర్ల మేర కారుతో లాక్కుపోయింది. కారు టోల్‌ప్లాజా వద్ద ఆగగానే సెక్యూరిటీ గార్డు కారు కింద మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.



కారు కింద నుంచి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని రెండు భాగాలుగాఅయ్యి, ఆ ముక్కలు కారులో వేర్వేరు చోట్ల ఇరుక్కుపోయాయి. ఈ ఘటనపై తనకు ఎలాంటి అవగాహన లేదని డ్రైవర్ వీరేంద్ర పోలీసులకు తెలిపాడు. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై దట్టమైన పొగమంచు కమ్ముకుంది.

## మంగళూరులో ఫుడ్ పాయిజన్‌తో 137 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు

మంగళూరు ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): కర్ణాటకలోని మంగళూరులో ఫుడ్ పాయిజన్ ఘటనలో 137 మంది నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులు ఆస్పత్రిలో చేరారు. పోలీసుల వివరాల ప్రకారం.. విద్యార్థులు ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నారని, రాత్రి భోజనం చేసిన తర్వాత కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు కావడంతో విద్యార్థులు మంగళూరులోని వివిధ ఆస్పత్రుల్లో చేరారని నగర పోలీస్ కమిషనర్ ఎన్ శశికుమార్ తెలిపారు. ఫుడ్ పాయిజనింగ్‌కు కారణం కలుషిత నీరు. మరికొందరు విద్యార్థుల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుత సమాచారం ప్రకారం ఫుడ్ పాయిజన్ కావడానికి కలుషిత నీరే కారణమని చెబుతున్నారు.

## రణబీర్ కపూర్-ఆలియా భట్‌లను బెదిరించిన కంగనా రనౌత్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో పాటు స్పష్టమైన ప్రకటనలతో వార్తల్లో నిలిచిన నటి కంగనా రనౌత్ మరోసారి వార్తల్లోకి వచ్చింది. తాజాగా కంగనా రనౌత్ ఓ కథను షేర్ చేయడంతో సోషల్ మీడియాలో సంచలనం రేపుతోంది. తాజా పోస్ట్‌లో నటి ఏం చెప్పింది? అదేంటో తెలుసా.. ఎవరి పేరు చెప్పకుండానే కంగనా మరో బెదిరింపు కథనాన్ని పంచుకుంది. ఈ కథలో, అతను ఇలా రాశాడు, 'నిన్న రాత్రి నుండి నా చుట్టూ వింత ఏమీ జరగలేదని నా గురించి ఆందోళన చెందుతున్న వారికి చెప్పనివ్వండి. నన్ను ఎవరూ అనుసరించలేదు. చూడండి, కిక్‌లతో నమ్మే వారు, తన్నడంతోనే నమ్ముతారు. చంగు-మంగు గ్యాంగ్‌కి నేను సందేశం పంపాలనుకుంటున్నాను, పిల్లలూ, మీరు ఇంకా గ్రామస్థులెవరూ కోల్పోలేదు, నన్ను బాగుచేయండి లేదా నేను ఇంట్లోకి చొరబడి నిన్ను చంపుతాను మరియు నేను పిచ్చివాడిని అని అనుకునే వారు, మీకు నేను తెలుసు. నేను పిచ్చివాడిని కానీ నేను ఎంత పిచ్చివాడిని అని నీకు తెలియదు. అసలు విషయం ఏమిటి? అదేంటో తెలుసా.. నిజానికి ఇంతకుముందు కంగనా రనౌత్



ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఓ పెద్ద కథనాన్ని షేర్ చేస్తూ తనపై ఎవరో గూఢచర్యం చేస్తున్నారని రాసింది. దీని వెనుక, నటి బాలీవుడ్ జంటల హస్తం గురించి మాట్లాడింది. కంగనా రనౌత్ తన కథలో 'నేను ఎక్కడికి వెళ్లినా నన్ను అనుసరిస్తారు. నాపై నిఘా పెట్టారు. వీటన్నింటి వెనుక ఓ సెలబ్రిటీ జంట ఉందని కంగనా రనౌత్ రాసుకొచ్చారు.

## భారతదేశ పటంపై అడుగుపెట్టిన అక్షయ్ కుమార్

### ఆగ్రహించిన జనం

ముంబై ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కూడా మరోసారి సోషల్ మీడియా ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నాడు. నిజానికి, అక్షయ్ తన పర్యటన ప్రచార వీడియోను తన సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ వీడియో క్లిప్‌లో అక్షయ్ కుమార్‌తో పాటు దిశా పట్నీ, మౌని రాయ్, సోనమ్ బజ్వా కనిపించారు. వీడియోలో, నక్షత్రాలందరూ భూగోళంపై నడుస్తున్నట్లు కనిపించారు. భారతదేశ మ్యాప్‌లో అక్షయ్ కుమార్ అడుగు పెట్టాడు. దీంతో సోషల్ మీడియాలో నటుడిని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, అక్షయ్ కుమార్ క్యాప్షన్‌లో ఇలా రాశారు, 'ఉత్తర అమెరికాకు 100 శాతం స్వచ్ఛమైన దేశీ వినోదాన్ని తీసుకురావడానికి ఎంటర్‌టైనర్‌లు సిద్ధంగా ఉన్నారు. మీ సీట్ బెల్ట్‌లను కట్టుకోండి, మేము మార్చికి వస్తున్నాము. ఎంటర్‌టైనర్స్ అనేది అక్షయ్ కుమార్ అంతర్జాతీయ టూర్ పేరు. ఈ వీడియో బయటకు రావడంతో ప్రజలు అక్షయ్ కుమార్‌ను ట్రోల్ చేస్తున్నారు., 'కెనడియన్ నటుడు భారతదేశ మ్యాప్‌లో నడుస్తున్నాడు. ఇది భారతీయులను అవమానించడమే. ఈ సిగ్గుమాలిన చర్యకు మీరు 150 కోట్ల




మంది భారతీయులకు క్షమాపణలు చెప్పాలని ఒక ప్రేక్షకుడు రాశాడు. మరో వినియోగదారుడు వ్యాఖ్యానిస్తూ, 'సోదరా, మన భారతదేశానికి కొంత గౌరవం చూపండి' అని రాశారు. ట్విట్టర్‌లో ప్రజలు అక్షయ్‌ను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. చాలా మంది వినియోగదారులు అక్షయ్ కుమార్‌ను కెనడియన్ కుమార్ అని కూడా పిలుస్తారు.

## మొదలైన అసెంబ్లీ సమావేశాలు

### మరణించిన సభ్యులకు సభ సంతాపం

### హోమ్ సైన్స్ కోర్స్ కమ్యూనిటీ సైన్స్‌గా మార్పు

### బడ్జెట్‌పై చర్చను ప్రారంభించిన అక్బరుద్దీన్

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): అసెంబ్లీ ఉభయ సభలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. నాలుగో రోజు శాసనసభ, శాసన మండలిలో బడ్జెట్‌పై సాధారణ చర్చ చేప ట్టారు. అనంతరం మంత్రి హరీశ్ రావు సమాధానం ఇవ్వను న్నారు. ఈ నేపథ్యంలో శాసనసభలో ప్రశ్నోత్తరాలను రద్దుచేశారు. నేరుగా బడ్జెట్‌పై చర్చను ప్రారంభించారు. కాగా, మాజీ శాసనసభ్యులు వెలిచాల జగపతిరావు, మందాడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం రుద్రమదేవి మృతిపట్ల స్పీకర్ పోచారం



శ్రీనివాస్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపింది. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం చట్ట సవరణ బిల్లును మంత్రి నిరంజన్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హోమ్ సైన్స్ కోర్స్ పేరును కమ్యూనిటీ సైన్స్‌గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఎస్సీ అగ్రకల్చర్, హార్టికల్చర్ కోర్సులకు అనుబంధ గుర్తింపు ఇచ్చే అధికారం యూనివర్సిటీకి ఇస్తూ చట్ట సవరణ చేసింది. కొత్తగా వనపర్తి, కరీంనగర్‌లలో డిగ్రీ కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆపై సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఇతరులు ఇచ్చిన పలు వాయిదా ప్రతిపాదనలను స్పీకర్ తిరస్కరించారు. తర్వాత 2023- 24 బడ్జెట్‌పై సాధారణ చర్చను మొదలు పెట్టాల్సిందిగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని స్పీకర్ కోరారు. అనంతరం బడ్జెట్‌పై చర్చ మొదలయ్యింది. శాసన సభలో బ్జడెట్‌పై చర్చను ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రం రాష్ట్రాల వాటా హక్కు నిధులు సరిగ్గా ఇవ్వడం లేదని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. కేంద్రం చేసిన అప్పుల ముందు రాష్ట్రం అప్పులు పిసరంత అని వెల్లడించారు. తెలంగాణ అప్పుల గురించి కేంద్రం గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. రూ. 2.90 లక్షల కోట్లతో బ్జడెట్ ప్రవేశపెట్టిన మంత్రి హరీశ్ రావుకు అభినందనలు తెలిపారు. పునర్ విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని విమర్శించారు. కేంద్ర పన్నుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌కు 2/3వ వంతు, తెలంగాణకు 1/3 వంతు మాత్రమే ఇస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొందరు మతంపేరుతో విషం నింపడం కంటే రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రాన్ని నిల దీయాలని సూచించారు. ఇకపోతే పాతబస్తీ అభివృద్ధి కెటిఆర్ సమావేశం ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు.

## పలువురు డిఎస్పీలకు స్థానచలనం

### ప్రమోషన్లు ఇస్తూ బదిలీలు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు):తెలంగాణ ప్రభుత్వం 16 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఇందులో చాలామంది డీఎస్పీలకు ఏసీపీ స్థాయి హోదా దక్కింది. మహబుబాబాద్ డీఎస్పీ పి.సదయ్యకు బెల్లంపల్లి ఏసీపీగా, రాచకొండలో ఏసీపీగా ఉన్న ఎస్‌వీ హరికృష్ణను ఎల్‌బీ నగర్ ఏసీపీగా, సైబర్‌క్రైమ్స్‌లో ఏసీపీగా ఉన్న ఎం. కిరణ్‌కుమార్‌ని నిజామాబాద్ టౌన్ ఏసీపీగా బదిలీ చేశారు. బదిలీ చేసిన డీఎస్పీలు..తక్షణమే తాము పని చేస్తున్న స్థానాల నుంచి రిలీవ్ కావాలని డీజీపీ అంజినీ కుమార్ ఆదేశించారు. వెంటనే నియమించిన స్థానాల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. మహబూబాబాద్ డిఎస్పీగా ఉన్న సాదయ్యను బెల్లంపల్లి,రామగుండం ఏసీపీగా బదిలీ చేశారు. రాచకొండ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్స్ డిఎస్పీగా పని చేస్తున్న హరికృష్ణను రాచకొండ కమిషనరేట్ లోని ఎల్బీ నగర్ ఎసిపిగా ట్రాన్స్ ఫర్ చేశారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ డిఎస్పీ కిరణ్ కుమార్ ను నిజామాబాద్ లా అండ్ ఆర్డర్ విభాగం ఎసిపిగాబదిలీ చేశారు. నిజామాబాద్ లా అండ్ ఆర్డర్ విభాగం ఏసీపీగా చేసిన వెంకటేశ్వర్లును డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ సెల్ డిఎస్పి సంజయ్ కుమార్‌ను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైఫాబాద్ ఎసిపిగా నియమించారు. సైఫాబాద్‌లో పని చేస్తున్న వేణుగోపాల్ రెడ్డిని డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశిం చారు. శ్రీధర్‌ను బంజారా హిల్స్ ఎసిపిగా నియమించారు. సుదర్శన్‌ను డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొంపల్లిలో పనిచేస్తున్న సుబ్బయ్యను జుబ్లీహిల్స్ ఏసీపీగా బదిలీ చేశారు. డీజీపీ ఆఫీసులో వెయిటింగ్‌లో ఉన్న దురా




వెంకట్ రెడ్డిని మేడ్చల్ ట్రాఫిక్ ట్రాన్స్‌ఫర్ చేశారు. జగిత్యాల డీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్‌గా పని చేస్తున్న బొజ్జా రామానుజంను ఖమ్మం జిల్లా సత్తుపల్లికి బదిలీ చేశారు. హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఉన్న కస్తూరి శ్రీనివాస్‌ను హైదరాబాద్ నగర పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబర్ పేట కు బదిలీ చేశారు. రాజన్న -సిరిసిల్ల డీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్ ఆఖగా పని చేస్తున్న బోనాలా క్రుష్ణను వరంగల్ లా అండ్ ఆర్డర్ కు ట్రాన్స్ ఫర్ చేశారు. వరంగల్ లా అండ్ ఆర్డర్ లో పని చేసిన ఐ. గిరిని.. డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

అయితే రాచకొండ కమిషనరేట్ పరిధిలో యాదాద్రి డిఎస్పీగా పని చేస్తున్న ఐ. నర్సింహారెడ్డిని మాత్రం మార్చలేదు. భువనగిరి-రాచకొండ ట్రాఫిక్ సైదులును రాచకొండ కమిష నరేట్ యాదగిరిగుట్టకు బదిలీ చేశారు.

## నేచర్ క్యూర్ ఆస్పత్రిని సందర్శించిన సోనూసూద్



హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): పునర్నిర్మాణం జరుగు తున్న నేచర్ క్యూర్ ఆసుపత్రిని సినీ నటుడు సోనుసూద్ సందర్శించారు. కొత్తగా పునరు ద్ధరణ పనులు జరుగుతున్న కాటేజీలు, భోజనశాల, యోగ ప్రాంగణాన్ని పరిశీలించారు. రోగులకు వైద్యులు అందిస్తున్న ట్రీట్ మెంట్, వారి డైట్ గురించి అడిగి వివ రాలు తెలుసుకున్నారు. క్యాంపస్ గేట్ ముందు సోనుసూద్, అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ సంపంగి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ కమిషనర్ ప్రశాంతి, నేచర్ క్యూర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాఖీ ఆరోపణపై ఆదిల్ ఖాన్ జవాబు

### 'ఆమె ఏదైనా చేయగలదు, ఆమె శక్తివంతమైనది...

ముంబై ఫిబ్రవరి 08 (ప్రజామంటలు): నటి రాఖీ సావంత్ ఆరోపణలపై, ఆమె రాఖీ భర్త ఆదిల్ ఖాన్ దుర్రానీ మౌనం వీడారు. ఆదిల్‌పై వివాహేతర సంబంధం ఉందని రాఖీ సావంత్ ఆరోపించింది. దానికి ఆదిల్ స్పందిస్తూ



నేను ఎక్కడికి వెళ్లాను? నేను ఇక్కడే ఉన్నాను. రాఖీ సావంత్ ఆరోపణ గురించి అదిల్ మాట్లాడుతూ, 'షారుక్ భాయ్ కూడా వచ్చినా ఏమీ తీసుకురాలేదు, నేనూ తీసుకురాలేదు. నేను ఎవరు రాఖీ ఏది చెప్పినా నిజమే. అంతా నిజమే.' ఆదిల్ ఎలాంటి తప్పు చేయకపోతే మీడియాకు ఎందుకు ఎదురు చెప్పడం లేదని రాఖీ ఆరోపించింది. దీనిపై ఆదిల్ స్పందిస్తూ.. 'మీడియా ముందు నేనేం చేయాలి? నేను అబద్ధం చెబుతున్నానా లేక తప్పుగా నిరూపించుకున్నానా? ఏం చేయాలని ప్రశ్నించారు.

## అభివృద్ధి,సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగు

### కెసిఆర్ చిత్తశుద్ధి కృషితో మారిన తెలంగాణ దిశ

### అసెంబ్లీ బడ్జెట్ చర్చలో పద్మాదేవేందర్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): సమైక్య పాలనలో తెలంగాణలో ప్రణాళికా బద్ధంగా విధ్వంసం జరిగిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. 2014కు ముందు తెలంగాణ దుర్భరమైన పరిస్థితుల్లో ఉండేదని చెప్పారు. ఎనిమిదిన్నరేండ్లలో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారన్నారు. చిత్తశుద్ధితో పనిచేయడం వల్ల ఇవాళ తెలంగాణ దశదిశ మారిందన్నారు. సంక్షేమ రంగాల్లో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపారని



వెల్లడించారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ముఖచిత్రాలు మారిపోయాయని చెప్పారు. ప్లల్లెప్రగతికి అవార్డులిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి.. నిధులివ్వడానికి చేతులు మాత్రం రావని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐటీ రంగం ద్వితీయశ్రేణి నగరాలకు కూడా విస్తరిస్తోందంటే ఆ ఘనత కేసీఆర్ సర్కారుదేనని చెప్పారు. ఆర్అండ్‌బీ శాఖలో హౌసింగ్ శాఖను విలీనం చేయడం హర్షణీయమన్నారు. కరోనా సంక్షోభంలోనూ తెలంగాణ ప్రగతి రథం ఆగలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనా దక్షతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే పద్మాదేవందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుబంధు పథకం గతంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప ఆలోచన అని చెప్పారు. అన్నదాతల పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు రైతుబంధు నిదర్శనమన్నారు. ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇవ్వకుంటే ఓట్లే అడగనన్న దమ్మున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితబంధుతో ఎస్సీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నిండాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని చెరువులు, జలాశయాలు మత్స్య సంపదతో కళకళలాడుతున్నాయని పేర్కొ న్నారు. సర్కారు స్కూళ్లను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడిం చారు. కంటివెలుగు అద్భుతమైన కార్యక్రమమని, మొదటి విడుత కంటివెలుగు మంచి ఫలితాలనిచ్చిందని తెలిపారు. రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకు కేంద్రం సిగ్గుపడాలని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా సీఎం కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు

## ఆసరా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### మండలిలో వెల్లడించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేవలం ఆసరా పింఛన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ. 971 కోట్లు ఖర్చు చేస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఆసరా పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఎర్రబెల్లి సమాధానం ఇచ్చారు. ఆసరా పెన్షన్ వయస్సు తగ్గించిన తర్వాత



లబ్ధిదారుల సంఖ్య 44,12,882కు చేరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 200 మాత్రమే పెన్షన్ అందిస్తున్నదని, అదికూడా 6 లక్షల 66 వేల మందికేనని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం 44 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నదని వెల్లడించారు. సీఎం కేసీఆర్ మనసున్న మారాజు కాబట్టే.. జనం మనసెరిగి ఆసరా పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు.

## జనవాసాల్లో గోదాములను తరలిస్తాం

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): గ్రేటర్ హైదరాబాద్‌లో జనావాసాల మధ్య ఉన్న గోదాములను మరో చోటకు తరలిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ రాంగోపాల్



పేటలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగిన డెక్కన్ మాల్ ప్రాంతాన్ని మంత్రి తలసాని సందర్శించారు. మరో రెండు రోజుల్లో భవనం కూల్చివేత పనులు పూర్తవుతాయని చెప్పారు. బిల్డింగ్ పరిసరాల్లోని ఇండ్లకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ కూల్చివేయించామని తెలిపారు. గోదాముల యజమానులు నిబంధనలు, జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే పలుచోట్ల అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు.

## జిన్నారం ఫార్మాలో మంటలు

హైదరాబాద్,ఫిబ్రవరి8(ప్రజామంటలు): సంగారెడ్డి జిల్లా జిన్నారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గడ్డిపోతారం ఇండస్ట్రియల్ ఏరియాలోని ఫార్మా కంపెనీలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు రావడంతో వెంటనే కార్మికులు, ఉద్యోగులు భయంతో కంపెనీ నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలియగానే ÷ర్ ఇంజిన్లు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. భారీగా ఎగిసిపడుతున్న మంటలన్ని ర్‌సిబ్బంది ఆర్పివేస్తున్నారు.

# సంక్షేమ పథకాలపై కళాజాత

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత నిర్వహించారు.



పాలకుర్తి మండలం విష్ణుపురం (హరిజన కాలనీ) గ్రామపంచాయతీ వద్ద బుధవారం కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, ఆసరా పెన్షన్లు తదితర పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గట్టగల్ల సంజీవ కళాకారులు జనగామ శంకర్, కారుపోతుల సోమయ్య, చల్ల మమత, గడిపే బాలయ్య, తిప్పర్తిశ్రీనివాసులు, ముక్కెర సంపత్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన దూడ సంజన కుటుంబానికి ఆర్థిక సాయం

**బుగ్గారం ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన దూడ సంజన రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో రోడ్డు



యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ దూడ సంజన కుటుంబాన్ని పరామర్శించి 5000 లు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కార్యదర్శి పెద్దనవేని శంకర్,మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడీమ్యాల రాజన్న, ఉపాధ్యక్షులు మసర్థి నర్సయ్య, నక్క శంకర్, పట్టణ యూత్ అధ్యక్షులు సికిరి అంజిత్ కుమార్, నగునూరి వెంకన్న, భారతపు మహేష్, పోనకంటి కైలాసం, నగునూరి నర్సగౌడ్, దసర్తి పొసన్న, బల్జపెల్లి లష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పీ., పీ.ఎం.పీ.ల అసోసియేషన్ నూతన కమిటీ

**హుజురాబాద్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలం టిఆర్ఎస్ ఆఫీసులో బుధ వారం రోజు నూతన శ్రీ విఘ్నేశ్వర ఆర్ఎంపీ పీఎంపీ అసోసియేషన్



ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎలక్షన్ జరిగింది. ఈ ఎలక్షన్లో ఆర్ఎంపీలు 45 మంది పాల్గొన్నారు. ఈ ఎలక్షన్లలో గౌరవ అధ్యక్షులుగా సంగెం ఐలయ్య అధ్యక్షుడుగా కందగట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల సదానందం, కన్నబోయిన తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా చిలకమారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా చిందం రామరాజు, కోశాధికారిగా చింద్యాల కమల్ సింగ్, గౌరవ సలహాదారులుగా అడ్డగట్ల కృష్ణమూర్తి, శ్రీపతి ధనుంజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శనిగరపు పరమేష్, కార్యవర్గ సభ్యులుగా గొల్లపల్లి రమణ చారి, మామిడి రమేష్, కుసుమ రాజు, కొలిపాక జగదీష్, సబ్బని జగదీష్, అల్లి జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## బీసీ జనగణన, రిజర్వేషన్లకై కోటి సంతకాల సేకరణ

**హుజురాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ రామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ జనగణన మరియు రిజర్వేషన్లలో బీసీలకు 27% నుండి 52 శాతానికి పెంపు పై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో




నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుడ్డ సమ్మయ్య, నార్త్ జోన్ కన్వీనర్ ఆకినపల్లి శిరీష బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు సదానందం జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ మేకల రవీందర్ జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న నియోజకవర్గం ఇంచార్జ్ మారపల్లి మొగిలయ్య జిల్లా మహిళా కో కన్వీనర్ కవ్వంపల్లి లలిత, హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మంద సమ్మయ్య, హుజురాబాద్ పట్టణ కన్వీనర్ గరవేణి శ్రీకాంత్ బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు సంధ్యల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు

# మన ఇళ్లకు ప్రకృతిసిద్ధ చెరువుల వంటివి

**జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన జిల్లాలోని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడినది. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ ముఖ్యంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాకరంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా జగిత్యాల జిల్లా లోని గ్రామీణ ప్రాంత పరిధిలోని అన్ని గ్రామాలలో మిగిలిన ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్) నిర్మాణం అతి ముఖ్యమైనదిగా భావించి గ్రామ స్థాయి, మండల స్థాయి లోని ప్రజాపతినిధులు మరియు అధికారుల భాగస్వామ్యంతో 31 మార్చి 2023 లోగా పూర్తి చేయాలనే లక్ష్యంగా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేసి గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్యమును దృష్టియందు ఉంచుకొని వృధా నీరు, మురుగు నీరు నిలిచిపోయి దోమల వలన మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా,ఈగలు తినే ఆహారము పై వాలడం వలన అనారోగ్యం పాలుకాకుండా నివారించుటకు ప్రజలకు లబ్ధి చేకూరేలా అవగాహన పరచి తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇట్టి విషయములో సంబందిత ప్రజాపతినిధులు మరియు అధికారులను భాగస్వామ్య పరచుటకు తగు సూచనలను జారీచేయాలని డి.ఆర్.డి.ఓ మరియు డి.పి.ఓ. లను కోరినారు. గ్రామీణ ప్రాంత పరిధిలోని అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణం లను క్రీడ నైపుణ్యాలు మెరుగుపడేలా ఏర్పాటు చేసి తద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి మెరుగైన క్రీడాకారులు అయ్యేవిధంగా తగు చర్యలు గైకోనుటకు అధికారులను కోరినారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను మరియు మంకీ ఫుడ్ కోర్టులను తరచుగా సందర్శించి లక్ష్యాలకు అనుగుణముగా తగు చర్యలు గైకోనాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో రానున్న వేసవి కాలమును దృష్టియందు ఉంచుకొని గ్రామాల్లో హరితహారంలో భాగంగా నాటిన చెట్లను ఎండిపోకుండా కాపాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్, చల్లే విధంగా మరియు



వాటర్ ట్యాంకులను శుభ్రపరచుటలో ప్రత్యేక దృష్టి వహించి విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రజలను అవగాహన పరిచి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతి అధికారిని కోరినారు. ఇట్టి సమీక్షా సమావేశము లో సి.ఈ.ఓ. రామానుజాచార్యులు, డి.ఆర్.డి.ఓ. (ఇంచార్జ్) కె. లక్ష్మినారాయణ, డి.పి.ఓ. పి.నరేష్ మరియు సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డా. భోగ శ్రావణికి సంఘీభావం తెలియజేసిన డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తాజాగా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా జరిగిన నేపథ్యంలో జిల్లా పర్యటనలో పాల్గొన్న బీ.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ సంఘీభావంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్. భోగ శ్రావణి ప్రవీణ్ కుమార్ ల ఇంటికి వెళ్ళి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... నేటి రాజకీయాలలో ఏదో అక్కసుతో లేని పోని పరిపాలనా ఇబ్బందులు ఏర్పరుస్తు మానసిక ఒత్తిడి పెంచుతూ ఒకరకమైన అభ్యంతరకర పరిస్థితులు ఏర్పరచడం దురదృష్టకరం. అదీ ముఖ్యంగా మహిళ గా డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ కుమార్ లకు జరగడం శోచనీయం. రాజకీయాల్లో యువత రావడం ఎంతో ముఖ్యం అందునా కీలక పదవిని పొందడం వాటిలో రాణించడం ఎంతో శ్రమతో కూడిన పని అయినా మొక్కవోని ధైర్యం, పట్టుదలతో ఇన్ని రోజులు ఎలాంటి మచ్చ లేని సమర్థవంతమైన పాలన కొనసాగించడం నిజంగా అభినందనీయం. నేను ఇలా కలవడం వెనుక పార్టీ పరంగా మార్పులు, చేర్పులు, ఆహ్వానాలు లాంటి అంతార్యాలు లేవు కేవలం దగా పడిన ఆడబిడ్డకు అండగా మానవతా



దృక్పథంతో కలవడమే అని అన్నారు. వారి ఇంటికి ప్రత్యేకంగా వచ్చి మనోధైర్యం ఇచ్చినందుకు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్. భోగ శ్రావణి.

## ఈనెల 12 నుండి 28 వరకు, పాలకుర్తి నుండి పట్నం వరకు పాదయాత్ర

**జనగామ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఈనెల 12న పాలకుర్తి నుండి పట్నం వరకు 28 వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని పలువురు నాయకులు కోరారు. బుధవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నారోజు రామచంద్రం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అహల్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి ఉపేందర్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్, గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య,రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆజ్మీర సురేష్, గణేష్, ఆల్ అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బైరగోని



బాలరాజు గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు భాషపాక విష్ణు, ఐద్వా జిల్లా నాయకురాలు పందిళ్ళ కళ్యాణి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు.

## ఫిబ్రవరి 15న ఆరె సంక్షేమ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన సభకు తరలి రావాలి

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ఆరే సంక్షేమ సంఘం ఆత్మ గౌరవ భవన నిర్మాణ శంకుస్థాపన సభకు ఇంటింటికి ఒకరు చొప్పున తరలిరావాలి. ఫిబ్రవరి 15న హైదరాబాద్ ఉప్పల్ బాగాయాత్ లో ప్రభుత్వము కేటాయించిన ఎకరము కోరారు. బుధవారము మండలములోని చింతలపల్లి దామెర ఆరేపల్లి సూరారం గ్రామాల్లో మండల అధ్యక్షుడు కుడుతాడి రాజు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు ఆరె కులస్తులందరూ ఇంటికొకరు తప్పనిసరిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం భీమదేవరపల్లి మండలం పలు



స్థలములో ఆరె కుల సంఘం ఆత్మ గౌరవ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం భారీ ఎత్తున చేయడము జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమంలో అన్ని గ్రామాల నుండి ఇంటికి ఒకరు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుకినే సుధాకర్ రావు హింగే భాస్కర్ లు గ్రామాల్లో వేలేరు మండలం పరిసర తదితర గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేసి సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబీర్ శ్రీనివాస్, నరసింగం, సుకినే గోపాల్, గౌతమ్ రావు, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, సూకినే రవి, అంబీర్ చందర్రావు, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## మల్లికుదుర్ల గ్రామంలో డిపిఓ పర్యటన


**వేలేరు ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని మలికుదుర్ల గ్రామపంచాయతీ పరిధిలో డిపిఓ జగదీశ్వర్ పర్యటించారు. పల్లె ప్రగతి ఇన్స్పెక్షన్



లో భాగంగా గ్రామంలోని పల్లె ప్రగతి పనులలో నర్సరీ, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్ ను సందర్శించడం జరిగింది. అలాగే జిపి రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఈ పర్యటనలో ఎంపీఓ విమల, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ. 100 కోట్లు విడుదల

**హైదరాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు విడుదల చేసింది. ప్రత్యేక




అభివృద్ధి నిధి నుంచి ఆలయ అభివృద్ధికి నిధులను విడుదల నిధులు కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళిక శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్లో జగిత్యాల జిల్లా పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కొండగట్టు అభివృద్ధికి రూ. 100 కోట్లు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆంజనేయస్వామి సన్నిధికి ఏటా లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారన్నారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించేదుకు రూ. 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే వచ్చి ఆగమశాస్త్రం ప్రకారం భారతదేశం లోనే సుప్రసిద్ధమైన పుణ్యక్షేత్రంగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇచ్చిన మాట ప్రభుత్వం ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ద్విచక్ర వాహనంపై ఉన్న పెండింగ్ చలాన్లు చెల్లించిన వ్యక్తి

**అభినందించిన ట్రాఫిక్ ఎస్ఐ ఎల్. రామ్**

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి చెందిన రఫీ తన ద్విచక్రవాహనం పై పెండింగ్ లో ఉన్న చలాన్ల మొత్తం రూ. 10,150 నగదు



మీసేవలో చెల్లించి రసీదులు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ. ఎల్. రామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఫీ కి మొక్కను అందజేసి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ జగిత్యాల పరిసర ప్రాంతాల ప్రజలు తమ వాహనాలపై పెండింగ్ లో ఉన్న చలాన్లు చెల్లించాలని కోరారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, హెల్మెట్ ధరించాలని, వాహనాలకు నంబర్ ప్లేట్లు ఉండి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

## జగిత్యాల ట్రాఫిక్ పోలీస్‌ల లోక్ అదాలత్

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజా మంటలు):** బుధవారం వరకు 396 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కరించినట్టు, ఈ కేసుల పరిష్కారంలో రూ 4 లక్షల 40 వేల రూపాయలు జరిమానా రూపంలో రికవరీ చేశామని తెలిపిన ట్రాఫిక్ ఎస్ఐ ఎల్. రామ్ తెలిపారు. ఈ నెల 10 వ తేదీ వరకు లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు. ఇంకా ఎవరైనా ఉంటే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఈ నెల 10 తేదీ లోపు తమ కేసులను పరిష్కరించుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ రామ్ కోరారు.






జగిత్యాల జిల్లాకు ఇటీవల బదిలీపై వచ్చిన కలెక్టర్ శ్రీమతి యాస్మిన్ భాషా ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహంకాళి రాజన్న, టిడిపి నాయకులు

# డబుల్ బెడ్రూం ఇండ్లకై తీసుకొన్న పూర్వలబ్దిదారుల ప్లాట్లు ఎన్ని?

### కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికై ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడికి ఇచ్చిన 80 గజాల స్థలాన్ని, కొత్తగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల కొరకు ఎన్ని బ్లాక్ లను సేకరించరానే వివరాలను ఎంఆర్ఓ కాని, హౌసింగ్ బోర్డ్ డి కానీ లేవని చెపుతున్నారని 35వ వర్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ రఘు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ స్థల సేకరణలో భాగంగా ఎంత మంది లబ్ధిదారుల స్థలాన్ని సేకరించారనే పూర్తి వివరాలు ఇవ్వాలని ఆమె కలెక్టర్ ను కోరారు.



అలాగే జిల్లా అధికారుల అధికారకిక ఫోన్ నంబర్లు లేకపోవడం వల్ల, వారిని సంప్రదించడానికి వారి వ్యక్తిగత నంబర్లు వాడడం వల్ల అధికారులు మారినప్పుడల్లా ఇబ్బందులు ఎదురౌతున్నాయని, అధికారుల అధికారిక ఫోన్ నంబ్లర్లను కూడా అందివ్వాలని ఆమె కోరారు.

## కొందరికోసం కాదు
# అందరికోసం పనిచేస్తా

### పేదవాడైన ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

### వేలేరు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

**వేలేరు ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** వేలేరు గ్రామానికి చెందిన అక్కల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి మృతికి గల కారణాలు తెలుసుకొని కొందరి కోసం కాదు అందరి కోసం పనిచేస్తానని పెదవాడైన ప్రతి



కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజి ల రైస్ బ్యాగ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ బైరి అనిల్, అత్తెన రాజేందర్ అక్కల శంకర్, యూత్ అధ్యక్షుడు అక్కల ప్రశాంత్ సలీం మాలిక్, ప్రశాంత్, శ్రీకాంత్, నరేష్, సంపత్ తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

# ఎం.వీ.ఐ.ని కలిసిన దివ్యాంగులు

**జగిత్యాల ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** తాటిపల్లి లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ అభిలాష్ ను దివ్యాంగులు కలిసి తమ సమస్యలను



వివరించారు. దివ్యాంగులు తమ రెట్రో ఫిటెడ్ (స్కూటీ వాహనాల) లైసెన్స్ లు, తదితర సమస్యలను అభిలాష్ కు తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో జిల్లా దివ్యాంగుల నాయకులు లంకదాసరి శ్రీనివాస్, అజ్గర్ మహ్మద్ ఖాన్, గొల్లపల్లి శ్రీధర్, చంద్రశేఖర్, ధనలక్ష్మి, రాజేష్ లు పాల్గొన్నారు.

# రామశివారెడ్డి మాటలు ముందే ఊహించా..

### కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కౌంటర్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా బూటకమని రామశివారెడ్డి చేసిన వ్యాఖ్యలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఖండించారు. రామశివారెడ్డి అబద్ధాలు ఆడుతున్నాడని.. ఆయన ఇలా మాట్లాడతాడని ముందే ఊహించానని చెప్పుకొచ్చారు. రామశివారెడ్డిది ఐఫోన్ అని మరోసారి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మీడియాకు మాత్రం ఆండ్రాయిడ్ ఫోన్ చూపించి తప్పుదారి పట్టించారని అన్నారు. అది ఫోన్ ట్యాపింగ్ కాకుండా.. కాల్ రికార్డింగ్ అయితే మీడియాకు ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వానికి విచారణ కోరే ధైర్యం లేదని విమర్శించారు. తనది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని మరోసారి స్పష్టం చేశారు. అంతకుముందు ఫోన్ ట్యాపింగ్‌పై కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని రామశివారెడ్డి ఆరోపించారు. కోటంరెడ్డి ఫోన్ ట్యాపింగ్ కాలేదని.. తన ఫోన్ నుంచే కాల్ రికార్డింగ్ బయటకు వచ్చిందని వెల్లడించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఒక కాంట్రాక్టర్ గురించి కోటంరెడ్డితో తను ఫోన్‌లో మాట్లాడనని చెప్పాడు. తనది ఆండ్రాయిడ్ మొబైల్ కావడంతో ఆ కాల్ రికార్డింగ్ ఫోన్‌లో ఆటోమేటిగ్గా రికార్డయ్యిందని అన్నారు. సదరు కాంట్రాక్టర్ మీద కోటంరెడ్డి ఆగ్రహంగా ఉన్నారనే విషయాన్ని తోటి కాంట్రాక్టర్లకు చెబితే వాళ్లు నమ్మకపోవడంతో తప్పో ఒప్పో వాళ్లకు కాల్ రికార్డు పంపించానని బయటపెట్టాడు.రాజకీయంగా ఇది ఇంత దుమారం రేపుతుందని, జగన్ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతుందని అనుకోలేదని చెప్పారు. ఏపీ సీఎం జగన్‌కు దోషిగా నిలబెట్టడం ఇష్టం లేకనే మీడియా ముందుకొచ్చానని స్పష్టం చేశాడు. దీనిపై కావాలంటే కేంద్ర హోం శాఖ, సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు.





# సిటీలో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య..

### బిజినెస్ లో ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం....?

### పలు కోణంలో ధర్యాప్తు చేస్తున్న పోలీసులు..

### సంచలనం రేపిన బోయిన్ పల్లి రియల్ మర్డర్..

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్ పల్లిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఓ రియల్ ఎస్టేట్ సంస్థలో పెట్టుబడిపై వచ్చిన లాభాల విషయంలో ఇద్దరు బిజినెస్ పార్ట్ నర్ల మధ్య నెలకొన్న గొడవ ఈ హత్యకు దారి తీసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. బోయిన్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి దిల్ కుష్ నగర్ బస్తీలో మంగళవారం రాత్రి



జరిగిన ఈ హత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓల్డ్ బోయిన్ పల్లి దిల్ కుష్ నగర్ బస్తీలో నివాసముండే ఫయాజుద్దీన్ (40), బార్కాస్ లో ఉండే మూసా సిద్దీఖీ (42) రియల్ ఎస్టేట్ వ్యాపారులు. మూసాసిద్దీఖి కేఎం ఆర్ ఇండియా హోమ్స్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను నిర్వహిస్తున్నాడు. కాగా మూసా సిద్దీఖి నిర్వహిస్తున్న కేఎం ఆర్ ఇండియా హోమ్స్ లిమిటెడ్ సంస్థలో ఫయాజుద్దీన్ శంషాబాద్ లోని 1200 చదరపు గజాల స్థలానికి సంబంధించి సుమారు కోటి రూపాయలు పెట్టుబడులు పెట్టినట్లు తెలిసింది. అయితే ఈ డబ్బులకు ప్రతినెలా వడ్డీ రూ.2.5లక్షలు వడ్డీ చెల్లిస్తున్న మూసా సిద్దీఖి గత కొద్ది నెలల నుంచి డబ్బులు ఇవ్వడం ఆపేశాడు. దీంతో తన డబ్బులకు వడ్డీ కూడా ఇవ్వకపోవడంతో గత కొంత కాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. డబ్బుల విషయం సెటిల్ చేసుకుందామని ఫయాజుద్దీన్ చెప్పడంతో మంగళవారం మూసా సిద్దీఖి బార్కాస్ నుంచి బోయిన్ పల్లి లోని దిల్ కుష్ నగర్ కు వచ్చాడు. డబ్బుల లావాదేవిల విషయమై మాట్లాడుకుంటున్న క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదం జరిగింది.



దీంతో ఆగ్రహానికి గురైన ఫయాజుద్దీన్ ముందుగా రాడ్ తో తలపై కొట్టి తరువాత మటన్ కోసే కత్తితో మూసా సిద్దీఖీపై దాడికి పాల్పడ్డాడు. కత్తితో విచక్షణారహితంగా పొడవడంతో మోసాసిద్దీఖీ మెడకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.సంఘటనలను గమనించి స్థానికులు 100కు డయల్ చేయడంతో సమాచారం అందుకున్న బోయిన్ పల్లి పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకుని మూసాసిద్దీఖిని సూరారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్సకోసం తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతిచెందాడు. పోలీసులు డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఫయాజుద్దీన్ తో పాటు అతని కుమారున్ని అదుపులోకి తీసుకని విచారిస్తున్నారు. ఈసంఘటన బోయిన్ పల్లిలో సంచలనం రేపింది. సిటీలో జరుగుతున్న రియల్ మర్డర్ జాబితాలో బోయిన్ పెల్లి హత్య చేరింది.

## శామీర్ పేట చెరువులో
# 3 రోజులకు దొరికిన జహాంగీర్ డెడ్ బాడీ

### గాలింపులో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** గత సోమవారం చేపల వేటకై శామీర్ పేట చెరువుకు వెళ్ళి గల్లంతైన జహాంగీర్ శవమై దొరికాడు. వివరాలు ఇవి.... బన్సీలాల్ పేట డివిజన్ జయప్రకాశ్ నగర్ కు చెందిన జహంగీర్ పార్శీగుట్టలోని తన సోదరుడు, మరో నలుగురు ఫ్రెండ్స్ మొత్తం ఆరుగురు చేపలు పట్టడానికి సోమవారం శామీర్ పేట చెరువుకు వెళ్ళారు. గాలానికి పడిన చేపను తెచ్చేందుకు నీటితో దిగిన జహాంగీర్ చెరువులో గల్లంతయ్యాడు. మిగితా వారు కాపాడాటానికి చేసిన యత్నాలు ఫలించలేదు. స్థానిక పోలీసులు, ఎన్.డీ.ఆర్.ఎఫ్. సిబ్బంది, గజ ఈతగాళ్ళ సాయంతో రెండు రోజులు శ్రమించి బుధవారం ఉదయం చెరువులో నుంచి జహాంగీర్ మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం కై గాంధీ మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు డెడ్ బాడీని అప్పగించారు. జహాంగీర్ కు భార్య సైదా బేగం, కొడుకు షేక్ సల్మాన్ (20), కూతుర్లు సనా బేగం (19), సదియా బేగం (18) లు ఉన్నారు. జహంగీర్ డెడ్ బాడీ గాలింపు చర్యల్లో ఎన్.డీ.ఆర్.ఎఫ్. ఇన్స్పెక్టర్ గోపాల్ లాలా మీనా,





హెడ్ కానిస్టేబుల్ ఫరూక్ తో సహా మొత్తం 10 మంది, లోకల్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సీఐ వీ. సుధీర్ కుమార్, ఎస్ఐ శేఖర్, స్థానిక బెస్త వాళ్ళు, సోషల్ వర్కర్శ్రీనివాస్ పాల్గొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన జహాంగీర్ ఫ్యామిలీ మెంబర్స్ ను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని బీఆర్ఎస్ నాయకుడు ముక్క శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కరెంటు కష్టాలు
# అది వచ్చేదేప్పుడో... పోయేదేపుడో...

**కోరుట్ల రూరల్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కరెంటు వచ్చేదేప్పుడు పోయేదేపుడో తెలవడం లేదు. పొద్దంతా పొలం కాన్నే ఉంటున్నాం. కరెంటు రాక కోసం ఎదురు చూసి కరెంటు వచ్చిందని పంపు చాలు చేస్తే కొద్దసేపట్లో కరెంటు పోతున్నది. నీళ్లు లేక పొలం ఎండిపోవట్టే, తిండి లేక మా కడుపు మాడవట్టే, రైతు రాజ్యం అంటున్నారు మరి రైతు రాజ్యాంలోనే కరెంటు కష్టాలు ఇట్లుండవట్టే, జరా కరెంటు ఇయ్యమని ఐలాపూర్ గ్రామ రైతులు బుధవారం ఐలాపూర్ –కోరుట్ల రహదారి పై బైటయించారు ఉ. 6:00 గం ల నుండి సా. 6:00 గం ల వరకు 3 ఫేస్ కరెంటు ఇస్తే చాలని 24 గంటలు మాకు అక్కరలేదని ధర్నా చేసారు. ఈ ధర్నా వల్లా రోడ్డు పై ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోవడం, రహదారి పై వెళ్తూన్నా వాహనదారులకు ఇబ్బందులు కలగడం వళ్ళ స్థానిక అధికారులు పై అధికారులకు తెలియజేసారు. కోరుట్ల ఏడిఢఈ ఆంజనేయులు రైతులతో మాట్లాడి కరెంటు సరఫరా కు విఘాతం కలగకుండా పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం తో రైతులు ధర్నా విరమించారు. కోరుట్ల ఎస్.ఐ. చిర్ర సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.



# సీపీసీ7 ప్రకారం తమ పెన్షన్‌ను రివైజ్ చేయాలి

### బీ.ఎస్.ఎన్.ఎల్. పెన్షనర్‌ల ర్యాలీ

### అక్కౌంట్స్ కంట్రోలర్ కు వినతిపత్రం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సీపీసీ 7 ప్రకారం తమ పెన్షన్ ను రివైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా బీ.ఎస్.ఎన్.ఎల్. పెన్షనర్ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. బీ.ఎస్.ఎన్.ఎల్. స్టాఫ్ క్వార్టర్స్ నుంచి చిక్కడపల్లిలోని ప్రిన్సిపల్ సీసీఏ ఆఫీస్ వరకు నిర్వహించిన ర్యాలీలో నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఇంతకు ముందు రెండు సార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని, ఇది మూడో ఫేజ్ నిరసన అని సర్కిల్ సెక్రటరీ ఇ.ఉపేందర్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఇదే విషయమై ఆందోళన జరుగుతుందని, తమ నిరసన అందులో భాగమేనని అన్నారు. ఈసందర్భంగా అక్కౌంట్స్ కంట్రోలర్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆలిండియా బీ.ఎస్.ఎన్.ఎల్. పెన్షనర్ ల అసోసియేషన్ నాయకులు కే. జయరాం, మహేశ్, ఉపేందర్, పొట్లకాయల వెంకటేశ్వర్లు, కే. దక్షిణామూర్తి, ఏ.ఎస్. జనార్ధన్, ఎన్. కోటేశ్వర్ రావు, ఎన్. నర్సింగరావు, ఎం. మధు, తదితరులు పాల్గొన్నారు.




# మహాశివరాత్రికి సర్వం సిద్ధం..

### భక్తులు సహకరించాలని శ్రీశైలం ఈవో విజ్ఞప్తి

వైభవోపేతంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధమైందని దేవస్థానం ఈవో లవన్న చెప్పారు. ఈ నెల 11-21 తేదీల మధ్య జరిగే బ్రహ్మోత్సవాలకు పక్కా ప్రణాళికతో మౌలిక వసతులు కల్పించామన్నారు. దేవస్థానంలోని ప్రధాన విభాగాల అధిపతులు, ఇంజినీరింగ్ అధికారులు మౌలిక వసతుల కల్పనలో చర్యలు తీసుకున్నారని తెలిపారు. మండల దీక్షలు చేసుకున్న భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనం తర్వాత జ్యోతిర్ముడి సమర్పణ, మాల విరమణ తర్వాత దీక్షా వస్త్రాలను దేవస్థాన పరిసరాల్లో పారవేయొద్దని శివ స్వాములను ఈవో లవన్న కోరారు.

**15 వరకు శివ స్వాములకు ఉచిత స్పర్శ దర్శనం**

ఈ నెల 15 వరకే జ్యోతిర్ముడి కల శివస్వాములకు నిర్ణీత సమయంలో



ఉచిత స్పర్శ దర్శనం కల్పించామన్నారు ఈవో లవన్న. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలతో మూడు ప్రత్యేక క్యూలైన్లద్వార ఉభయ దేవాలయాల్లో దర్శన ఏర్పాట్లు చేశామన్నారు. మహాశివరాత్రి పర్వదినాన జరిగే పాగాలంకరణ కార్యక్రమానికి ఆలయ ప్రాంగణంలో సుమారు 10 వేల మంది భక్తులు తిలకించేందుకు సన్నాహాలు చేశారు.

**ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలు మొదలు**

తొలిరోజు ఉదయం యాగశాల ప్రవేశం, సాయంత్రం ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని ఈవో లవన్న తెలిపారు. ప్రతి రోజూ అర్చక, వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారని అన్నారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ, లింగోద్భవ అభిషేకాలు, పాగాలంకరణ, రథోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపడానికి భక్తులు కూడా సహకరించాలని కోరారు.

**భక్తులకు ఇలా ఏర్పాట్లు**

దర్శనాలు, యాత్రికులు బస చేయడానికి చలువ పందిళ్లు, క్యూ కాంప్లెక్సులు, ఇరుముడి సమర్పణ, లడ్డూ ప్రసాదాలు, పాదయాత్ర భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు, అన్నప్రసాద వితరణ, వైద్యసేవలు, స్నానఘాట్‌ల నిర్వహణ, పాతాళగంగ వద్ద భద్రత, విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణ, స్వాగత తోరణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను 450 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూం ద్వారా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తామన్నారు.

**విస్తరాకుల వితరణ.. భ్రమరాంబికా సేవా సమితికి ఈవో ప్రశంసలు**

శ్రీశైల మహా క్షేత్రంలో జరిగే ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వేలాది మంది శివ భక్తులు తరలి వచ్చి భక్తులకు చేస్తున్న సేవలు అభినందనీయం అని ఈవో లవన్న తెలిపారు. మంగళవారం శ్రీ భ్రమరాంబికా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన భవనం వద్ద లక్ష విస్తరాకులను విరాళంగా అందించారు. ప్రతి యేటా చేపట్టే ఈ వితరణలో సుమారు రూ.2.5 లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి నిర్వాహకురాలు ఎంవీఎస్ మహలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీ టికెట్ పై కన్నేశారా?

అనిల్ బోరుగడ్డ.. సోషల్ మీడియాను రెగ్యులర్ గా ఫాలో అయ్యేవాళ్లకి పరిచయం అవసరం లేని వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపక్ష నేతలను పచ్చి బూతులు తిడుతూ.. వారి కుటుంబ సభ్యులను చివరకు పసి పిల్లలను సైతం వదలకుండా అసభ్య కూతలు కూస్తూ సోషల్ మీడియాలో బాగా పాపులరైన వ్యక్తి.. అనిల్ బోరుగడ్డ. ప్రస్తుతం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటుగా ఉన్న అనిల్ బోరుగడ్డకు జగన్ అన్నా వైసీపీ ముఖ్య నేతలన్నా అపారమైన ప్రేమ. ఈ కోవలోనే ఇటీవల నెల్లూరు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి తీవ్ర వార్నింగ్ ఇచ్చారు. నెల్లూరు అంగళ్లలో తన బండికి కట్టుకుని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆయన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని తన బండికి కట్టుకుని తీసుకుపోతానంటూ అనిల్ బోరుగడ్డ తీవ్ర హెచ్చరికలు జారీ చేశాడు. గతంలో ప్రతిపక్ష నేత చంద్రబాబును చంపుతానని పబ్లిక్ గానే హెచ్చరికలు జారీ చేశాడు.. అనిల్. అలాగే జనసేనాని పవన్ కల్యాణ్ సతీమణి పిల్లలపై అసభ్య దూషణలు చేశాడు. వైఎస్ జగన్ తన బంధువు అని చెప్పుకుంటూ తిరిగే బోరుగడ్డ అనిల్ పై ఇప్పటికే రౌడీషీట్ తోపాటు పలు క్రిమినల్ కేసులు ఉన్నాయి. తనకు వచ్చిన బెదిరింపులపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డ సంగతి తెలిసిందే. సజ్జల రామకృష్ణారెడ్డి కోటరీలోని వ్యక్తే ఈ బోరుగడ్డ అనిల్ అని.. సజ్జల చెప్పినవారిపై బూతులు తిడుతుంటాడని కోటంరెడ్డి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో తాజాగా బోరుగడ్డ అనిల్ కార్యాలయానికి టీడీపీ దళిత నేతలు వెళ్లగా అక్కడ నుంచి అనిల్ బోరుగడ్డ పరారయ్యాడు. టీడీపీ నేతలు బోరుగడ్డ అనిల్ నివాసానికి వెళ్లి సవాల్ విసిరినా పత్తా లేడు. కాగా గుంటూరులో అనిల్ బోరుగడ్డ క్యాంప్ ఆఫీసు తాజాగా తగులబడింది. గుర్తు తెలియని వ్యక్తులు అనిల్ క్యాంప్ ఆఫీసుపై పెట్రోలు పోసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై మండిపడ్డ అనిల్ ప్రభుత్వం సిట్ చేత విచారణ చేయించాలని కోరాడు. అలాగే తనకు తన కుటుంబానికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. తన కార్యాలయం తగులబడటం వెనుక టీడీపీ నేత నక్కా ఆనందబాబు అనుచరులు అలాగే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తమ్ముడు ఉన్నారని అనిల్ బోరుగడ్డ ఆరోపించాడు. మరోవైపు అనిల్ బోరుగడ్డ వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరఫున ఎంపీ పదవికి పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్ రెడ్డిపై మీసాలు రువ్వి సవాళ్లు విసిరిన సీఐ గోరంట్ల మాధవ్ కు సీఎం జగన్ గత ఎన్నికల్లో హిందూపురం ఎంపీ సీటు ఇచ్చి గెలిపించారు. అదేవిధంగా గుంటూరు జిల్లా అమరావతి రాజధాని ప్రాంత పరిధిలో రైతుల అరటి తోటలు నరికేశాడని విమర్శలు ఆరోపణలు ఎదుర్కొన్న నందిగం సురేష్ కు బాపట్ల ఎంపీ సీటు ఇచ్చారు. ఇప్పుడు ఇదే కోవలో జగన్ ను వైసీపీ ప్రభుత్వాన్ని ఎవరైనా విమర్శిస్తే వారిని బండ బూతులు తిడుతూ చంపుతానని బెదిరిస్తున్న బోరుగడ్డ అనిల్ కు కూడా జగన్ ఎంపీ సీటు ఇస్తారేమోనని చర్చ జరుగుతోంది. ఒకవేళ బోరుగడ్డ అనిల్ కు ఎంపీ సీటు ఇస్తే బాపట్ల లేదా తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వచ్చనే చర్చ జరుగుతుండటం గమనార్హం. లేదంటే ఎంపీ సీటు ఇవ్వడం కుదరనిపక్షంలో ఎమ్మెల్యే సీటు అయితే ఖాయంగా ఇస్తారనే టాక్ నడుస్తోంది.



# దసరాతో ..నాని దూకుడు



## త్వరలోనే సినిమా ప్రమోషన్స్

ఒకప్పుడు వరుస హిట్లతో చెలరేగిపోయినా నాని.. ఈ మధ్య కాస్త డల్ అయ్యాడు. గత రెండుమూడేళ్లుగా నాని నుంచి ఆశించిన స్థాయి సినిమాలు రావడంలేదు. దాంతో నాని అభిమానులు ఆయన కంబ్యాక్ కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో నాని కూడా తన కంఫర్ట్ జానర్ నుంచి బయటకు వచ్చి దసరా అనే అవుట్ అవుట్ మాస్ కమర్షియల్ సినిమాతో ప్రేక్షకులు మెప్పు పొందడానికి ముస్తాబవు తున్నాడు. శ్రీకాంత్ ఓదెలా దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 30న రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో చిత్రబృందం ఇప్పటి నుండే ప్రమోషన్‌లను మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ నుంచి ఇటీవలే రిలీజైన టీజర్ వరకు ప్రతీది అంతకంతకూ అంచనాలు పెంచుకంటూనే వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో అప్‌డేట్ త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది. వాలైంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమాలోని ఓ లవ్‌ట్రాక్‌ను రిలీజ్ చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన ధూమ్ ధామ్ దోస్తాన్ పాటకు విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చాడు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన దసరా సినిమాలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటిస్తుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఇక ఇప్పటికే ఈ సినిమాకు రికార్డు స్థాయిలో బిజినెస్ జరిగిందని సమాచారం. టాలీవుడ్‌లో వినిపిస్తున్న లెక్కల ప్రకారం దసరా సినిమాకు అన్ని హక్కులకు కలిపి రూ.80 కోట్ల వరకు బిజినెస్ జరిగింది. ఇక ఈ సినిమా బ్జడెట్ రూ.65 కోట్లు ఈ లెక్కన చూసుకుంటే నిర్మాతలు ఆల్రెడీ రూ.15 కోట్ల ప్రాఫిట్‌లో ఉన్నట్టే. ఇక నాని మొదటి సారి ఫుల్ లెంగ్త్ ఊరమాస్ క్యారెక్టర్ చేస్తుండటంతో అభిమానుల్లోనే కాదు ప్రేక్షకుల్లో కూడా విపరీతమైన ఆసక్తి నెలకొంది.

# ఎన్టీఆర్ తదుపరి సినిమా టైటిల్ దేవర ?




'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాతో తారక్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. మొన్నటి వరకు రీజినల్ హీరోగా ఉన్న తారక్.. ఇప్పుడు పాన్ వరల్డ్ హీరోగా మారాడు. ఇప్పుడు ఆయన సినిమాలను మనదేశంలోనే కాదు పక్క దేశాల్లోనూ చూడ్డానికి సిద్ధంగా ఉన్నారు. తన బిజినెస్ వాల్యూ కూడా ముందటి కంటే మూడు రేట్లు ఎక్కువైంది. ఈ క్రమంలో తను చేయబోతే తదుపరి సినిమాపై పూర్తి దృష్టిని పెడుతున్నాడు. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఎ÷-లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్, కొరటాల శివతో తన నెక్ట్స్ సినిమా చేయబోతున్నాడు. గతేడాది ప్రథమార్థంలోనే ఈ సినిమా ప్రకటన వచ్చినా ఇంకా షూటింగ్ మొదలు పెట్టలేదు. అయితే ఇటీవలే 'అమిగోస్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తారక్ ఈ మూవీ షూట్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను తెలిపాడు. ఫిబ్రవరి నెలలో ఈ సినిమా పూజా కార్యక్రమాలు జరిపి, మార్చిలో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు వెల్లడించాడు. కాగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన స్టోరీ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా ఐలాండ్ / పోర్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండనుందని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ మూవీ సెమీ-పీరియడ్ సెటప్‌తో ఓ ఫిక్షనల్ ఐలాండ్‌లో జరుగుతుందని విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం. ఇక ఈ సినిమా షూట్‌ను ముఖ్యంగా హైదరాబాద్, వైజాగ్, గోవాలో వేసిన సెట్స్‌లో జరుపునున్నారట. అలాగే ఈ చిత్రానికి భారీగా వీఎఫ్‌ఎక్స్ కూడా ఉంటుందట. ఇలా భారీ హంగులతో రూపొందనుంది. ఈ సినిమాకు 'దేవర' అనే టైటిల్‌ను పరిశీలనలో ఉంచినట్లు టాక్. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎన్‌టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌లపై నందమూరి కళ్యాణ్‌రామ్, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత కొరటాల శివ దర్శకత్వం వహించనుడటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఓ రేంజ్ అంచనాలు నెలకొన్నాయి.

# హెబ్బులిగా వస్తున్న సుదీప్

సుదీప్‌కి తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన నటించిన పలు కన్నడ సినిమాలు తెలుగులోనూ విడుదలయ్యాయి. కిందటేడాది 'విక్రాంత్ రోణ' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుదీప్.. త్వరలో 'హెబ్బులి' అనే మరో చిత్రంతో రాబోతున్నాడు. అమలాపాల్ హీరోయిన్. నిర్మాత సి.సుబ్రహ్మణ్యం తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 'ఆల్రెడీ కన్నడలో విడుదలైన 'హెబ్బులి' సూపర్ కలెక్షన్లు సాధించింది. తెలుగులోనూ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు. డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ 'సుదీప్ గత చిత్రం 'విక్రాంత్ రోణ' కంటే ఇది పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. ఫిబ్రవరి 25న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం' అన్నారు. నిర్మాతలు సి.కళ్యాణ్, ప్రసన్నకుమార్ తదితరులు సినిమా సక్సెస్ సాధించాలని విష్ చేశారు.






# రష్మిక చర్మ సమస్యలతో బాధపడుతుందా?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా గురించి ఇప్పుడు ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రష్మిక చర్మ సంబంధ వ్యాధితో బాధపడుతుందని ప్రచారం జరుగుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్టే ఈ వార్తలకు కారణం అని తెలుస్తోంది. రష్మిక మందన్నా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తను చేసే పనులను ఎప్పటికప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేస్తూ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే సోమవారం (06-02-2023 ) కూడా తన షెడ్యూల్‌ను ఇన్‌స్టాలో స్టోరీగా పెట్టింది. అందులో డియర్ డైరీ.. ఇవాళ చాలా ఇంట్రెస్టింగ్‌గా గడిచింది. నిద్రలేచిన తర్వాత కాసేపు కార్డియో ఎక్సర్‌సైజ్ చేశా. భోజనం చేశాక రేపటి షెడ్యూల్ కోసం బ్యాగ్ సర్దుకున్నా. కానీ ఎప్పటిలాగే వాతావరణం, మంచు నా ప్రతి పనిని ఆపేశాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నాయి. బ్యాగు సర్దుకోవడం అయ్యాక డిన్నర్ చేశా. ఇవాళ డెర్మట్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నా. చాలా ముఖ్యమైన మీటింగ్ ఉంది. కానీ అది క్యాన్సిల్ ఇచ్చింది. అందుకే ఇంటికి వచ్చేశా. ఇక గుడ్ నైట్ ' అని రాసుకొచ్చింది. ఐ లవ్యూ ఆల్.. స్లీప్ వెల్ అంటూ హార్ట్ ఎమోజీలను జోడించింది. ఇక్కడే రష్మిక చర్మ సమస్యలతో బాధపడుతున్నట్లు నెటిజన్లకు సందేహం వచ్చింది.రష్మిక తన ఇన్‌స్టా స్టోరీలో డెర్మట్ అపాయింట్‌మెంట్ తీసుకున్నా అని రాసుకొచ్చింది. డెర్మట్ అంటే డెర్మటాలజిస్ట్ అని తెలుస్తోంది. దీంతో అసలు రష్మికకు ఏమైంది? ఎలాంటి చర్మ సమస్యలు వచ్చాయి? డెర్మటాలజిస్ట్‌ను కలిసే అంత సీరియస్ ఉందా? అంటూ నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై రష్మిక ఎప్పుడు క్లారిటీ ఇస్తుందో చూడాలి




# అమిగోస్‌తో వస్తున్న కళ్యాణ్ రామ్



నందమూరి హీరో కల్యాణ్ రామ్ హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా బింబిసార. గతేడాది ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడా ఆ సక్సెస్ ఇచ్చిన జోష్ తో మరో రెండు రోజుల్లో అమిగోస్ తో కళ్యాణ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ప్రస్తుతం తాను చేస్తున్న మిగతా సినిమాల గురించి అప్డేట్స్ ఇచ్చారు. తాను నవీన్ మేడారం దర్శకత్వంలో నటిస్తున్న డెవిల్ చిత్రం షూటింగ్ దాదాపుగా 70 శాతం పూర్తయిందని చెప్పారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ఫస్ట్లుక్ ఇప్పటికే విడుదలై ఆకట్టుకున్నాయి . చారిత్రక నేపథ్యంలో సాగే ఈ కథకి ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. 1945 నాటి కాలానికి సంబంధించిన కొన్ని పరిణామాల్ని ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ సినిమాకి శ్రీకాంత్ విస్సా కథ అందిస్తున్నారు. హర్ష వర్ధన్ రామేశ్వర్ స్వరాలు సమకూరుస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇక బింబిసార 2 గురించి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ.. త్వరలోనే దర్శకుడు వశిష్ట తాను కలిసి సీక్వెల్ ను సెట్స్ పైకి తీసుకెళ్తామని చెప్పారు. దాదాపుగా ఈ ఏడాది చివర్లో షూటింగ్ ప్రారంభమవుతుందని స్పష్టతని ఇచ్చారు. కాగా త్రిగర్తల సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో కల్యాణ్ రెండు విభిన్న పాత్రలు పోషించారు. సంయుక్త మేనన్ కేథరిన్ కథానాయికలుగా నటించారు. కల్యాణ్ రామ్ కెరీర్లోనే భారీ బ్జడెట్తో తెరకెక్కిన ఈ సినిమా విడుదలైన అన్ని సెంటర్లలోనూ మంచి వసూళ్లు సాధించింది. పలువురు సినీ ప్రముఖులూ సోషల్ మీడియా వేదికగా ఈ చిత్ర బృందాన్ని కొనియాడారు. ఇక కల్యాణామ్ త్రిపాత్రాభినయం చేసిన చిత్రం అమిగోస్. రాజేంద్రరెడ్డి తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఆషికా రంగనాథన్ కథానాయిక. ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సందర్భంగా ఇటీవలే ఆదివారం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. మరి ఈ చిత్రం ఎంతమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# క్రైమ్ థ్రిల్లర్ సినిమాలో ఆది

వరుస సినిమాల్లో నటిస్తున్న ఆది సాయికుమార్ క్రైమ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆది హీరోగా శివ శంకర్ దర్శకత్వంలో అజయ్ శ్రీనివాస్ నిర్మిస్తున్న చిత్రం 'సీఎస్ఐ సనాతన్'. క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ (సీఎస్ఐ) ఆఫీసర్‌గా ఆది కనిపించనున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 10న వరల్డ్ వైడ్ థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేలా ఉంది. హత్య కేసు ఇన్వెస్టిగేషన్ చుట్టూ స్టోరీ సాగనుంది. మిషా నారంగ్, అలీ రెజా, నందిని రాయ్, ,మధు సూదన్, వాసంతి ఇతర పాత్రలు పోషిస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com